


16వ పేజీలో..

## ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ తేజస్ నందలాల్


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 14, నవంబర్ 2025 16 పేజీలు


# గుట్టలో ప్రోటోకాల్ దర్శనాలు మరింత కట్టడి

ఏజెంట్లు , సిఫారసు ప్రోటోకాల్ దర్శనాలకు తావులేదు

- కొండ దిగువన దేవస్థానం పరిధిలో ప్రైవేటు ఫ్లెక్సీలు నిషేధం
- దేవాలయ పరిధి షాపుల వద్ద ధరల బోర్డులు
- దేవస్థానం ఈవో ఎస్.వెంకట్రావు





యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రోటోకాల్ దర్శనాలపై దేవస్థానం ఈవో ఎస్ వెంకట్రావు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేవస్థానం షాపుల వద్ద ఏర్పాటు చేయాలని, పారదర్శకంగా టెండర్లు , లీజులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గురువారం దేవ స్థానం లోని అన్ని విభాగాల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. భక్తులు దేవాలయానికి విచ్చేసే సందర్భంలో వారికి మరింత సౌకర్యాలు కల్పించుటకు, కార్తీకమాసం ముగింపు వారాంతానికి సంబంధించిన ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీచేశారు.

2 లో..

# ఆగని అక్రమ.. దందా!

- మిల్లర్లకు అడ్డంగా దొరికిపోయిన అక్రమార్కులు
- అడ్డదారులు తొక్కుతున్న దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు
- పక్కదారి పడుతున్న ధాన్యం బస్తాలు
- నయాదందాకు తెర లేపుతున్న కొనుగోల కేంద్రాల నిర్వాహకులు
- తవ్వినకొద్ది బయటపడుతున్న అవకతవకలు
- అయోమయానికి గురవుతున్న అధికార యంత్రాంగం
- దారి మళ్ళిన బస్తాలకు తిరిగి ట్రక్ షీట్లు మారుస్తున్న నిర్వాహకులు




జిల్లాలో ధాన్యం కొనుగోలు సీజన్ మొదలైనప్పటి నుంచి రైతుల చెమటోడ్చిన పండించిన పంటను పక్కదారి పట్టించే దందా ఆగడం లేదు. జిల్లాలో కొంతమంది ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నయా దందాకు తెరలేపారు. ప్రభుత్వ విధానాలను పక్కనబెట్టి, రైతులకు ఇచ్చిన హామీలను తేలిగ్గా తీసుకుంటూ, అక్రమ సంపాదనలో పడ్డారనేఆరోపణలువెల్లువెత్తుతున్నాయి.

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



2 లో..



# చిన్న నీటి వనరుల లెక్కింపు

- నెల రోజులపాటు కొనసాగనున్న లెక్కింపు
- ఐదు సంవత్సరాలకోసారి నిర్వహణ
- సిబ్బందికి శిక్షణ ఇచ్చిన అధికారులు
- వివరాలు యాప్ లో నమోదు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వ్యవసాయ రంగానికి చిన్న నీటి వనరుల అవసరం ఎంతగానో ఉంది. గ్రామాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. చెరువులు, కుంటలు, బోర్లు, వ్యవసాయ బావులపై ఆధారపడి వరి తోపాటు ఇతర పంటలు సాగు చేస్తున్నారు. సాగునీటి సౌకర్యం ఉంటేనే వ్యవసాయానికి అనుకూలంగా

2 లో..



## గుట్టలో ప్రోటోకాల్ దర్శనాలు మరింత కట్టడి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రోటోకాల్ వ్యవహారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవో వెంకట్రావు అధికారులను ఆదేశించారు. రానున్న మూడు రోజులపాటు ఏజెంట్లు, రిఫరెన్స్ ప్రోటోకాల్‌లు పూర్తిగా నిషేధించారు. కేవలం అర్హత కలిగిన ప్రోటోకాల్ వ్యక్తులు నేరుగా వచ్చిన వి. ఐ. పి. లకు మాత్రమే, ముందుగా లేఖలతో అర్హత కలిగిన వారు వచ్చినవారికి మాత్రమే ప్రోటోకాల్ దర్శనం అనుమతించాలని నిర్ణయించారు. లేఖ లేకుండా ప్రోటోకాల్ దర్శనం ఏ విధంగానూ అనుమతించరాదు. ఈ ఆదేశాలను ఏ విధమైన మినహాయింపు లేకుండా కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు.అలాగే శనివారం, ఆదివారం, సోమవారం రోజులలో భక్తుల రద్దీ అధికంగా ఉండనున్నందున సమగ్ర క్రౌడ్ మేనేజ్‌మెంట్ చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరము సేవా సంఘాల వాలంటీర్ల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.ప్రధాన ఆలయంలో జరుగుతున్న సంప్రోక్షణ కార్యక్రమంపై భక్తులు సంతోషం వ్యక్తం చేయడం వల్ల, ఇంకా ఇద్దరు అర్చకులను నియమించి కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. అదేవిధంగా శివాలయంలో ప్రతి సోమవారం జరుగుతున్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎటువంటి మినహాయింపు లేకుండా కొనసాగాలని ఆదేశించారు.

**దేవాలయం పరిసరాల్లో ప్రైవేటు ప్రకటనలు నిషేధం..**

దేవాలయ పరిసర ప్రాంతాల్లో, ఘాట్‌హిల్ ప్రాంతంలో ప్రైవేట్ ప్రకటనలు, ఫ్లెక్సీలు నిషేధించబడినందున, ఎటువంటి ఫ్లెక్సీలు అనుమతించకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు. దేవాలయానికి చెందిన భూములు, ఖాళీ ప్రదేశాలు ఆక్రమణకు గురికాకుండా కంపౌండ్ వాల్‌లు, బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనధికారికంగా ఏర్పాటు చేసిన షాపులు, స్టాల్స్, ఇతర వినియోగాలు దేవాలయ పరిధిలో, ఖాళీ ప్రదేశాల్లో లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కార్యనిర్వహణాధికారి ఆదేశించారు. భక్తులకు మెరుగైన సేవలు అందించుటకు ప్రసాద వితరణలో పరిమాణం పెంచి, నాణ్యత, రుచి మెరుగుపరచాలని సూచించారు.పారదర్శకంగా టెండర్లు, లీజులు,అలాగే దేవాలయానికి సంబంధించిన టెండర్లు, లీజులు పారదర్శకంగా, సమర్థవంతంగా, పక్షపాతం లేకుండా నిర్వహించాలనీ, దేవాలయ నియంత్రణలో ఉన్న అన్ని షాపుల వద్ద ధరల వివరాలతో బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్తీకమాసం చివరి వారాంతంలో దేవాలయానికి విచ్చేసే భక్తులకు సౌకర్యవంతమైన, ఆధ్యాత్మికంగా తృప్తికరమైన దర్శనానుభూతి కల్పించడానికి సిబ్బంది అందరూ పని చేయాలని ఆదేశించారు. కార్యనిర్వహణాధికారి భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు పూర్తిగా చేయబడుచున్నవిగా, భక్తులు దర్శనానికి విచ్చేసే సందర్భంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదని, ప్రతి విభాగంలోని సిబ్బంది భక్తులకు సేవాభావంతో వ్యవహరించాలని ఆదేశించారు.

## చిన్న నీటి వనరుల లెక్కింపు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉంటుంది. లేనిపక్షంలో భూములను బీళ్ల గా ఉంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. వర్షాలు కురవకపోయినా, నీటి సౌకర్యం లేకపోయినప్పటికీ సాగు చేయటం ఇబ్బందిగానే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే చిన్న నీటి వనరులకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. జిల్లాలో చిన్న నీటి వనరుల లెక్కింపు కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. అధికారులు సర్వేకు షెడ్యూల్ ఖరారు చేసి చిన్న నీటి వనరుల గణన ప్రారంభించారు. జిల్లాలో చెరువులు, కుంటలు, బావులను లెక్కిస్తున్నారు. ఈ సంవత్సరం అనుకున్న దానికంటే ఎక్కువగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు, బావులు జలకళను సంతరించుకున్నాయి. ఇప్పటికీ చిన్న నీటి వనరులన్నీ నిండుకుండల్లా ఉన్నాయి. యాసంగి పంటకు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు. గురువారం ప్రారంభమైన చిన్న నీటి వనరుల లెక్కింపు నెల రోజులపాటు జిల్లాలో కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. భారత ప్రభుత్వ పరిధిలోని జల శక్తి కార్యక్రమంలో భాగంగా జలగణన చేపడుతున్నారు. మాన్యువల్ పద్ధతిలో చిన్న నీటి వనరులను లెక్కించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో వివరాలను నమోదు చేస్తున్నారు. జల శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి చిన్న నీటి వనరులను లెక్కించటం జరుగుతుంది. 201718 సంవత్సరంలో నీటి వనరుల గణన చేశారు. తిరిగి ఈనెల 13న గణన ప్రారంభించారు. గొట్టపు బావులు, ఓపెన్ బావులు, చెరువులు, చిన్నపాటి కుంటలు, రెండువేల హెక్టార్ల లోపు భూమికి సాగునీరు అందించే మినీ ప్రాజెక్టులను లెక్కించనున్నట్లు సిపిఓ అధికారులు పేర్కొన్నారు. లెక్కలు పూర్తి చేసిన తర్వాత నివేదికలను ప్రభుత్వానికి పంపుతారు. అంతేకాకుండా చిన్న నీటి వనరుల వివరాలను కేంద్ర జలశక్తి శాఖకు కూడా పంపనున్నారు. ఈ నివేదికల ప్రకారం కేంద్ర ప్రభుత్వము రానున్న రోజుల్లో రాష్ట్ర నీటి వనరుల రంగానికి పలు పథకాల కింద నిధులు మంజూరు చేయనున్నారు. ఈ లెక్కింపు ద్వారా గ్రామాల్లో ఎన్ని చిన్న నీటి వనరులు ఉన్నాయో స్పష్టమవుతుంది. నీటి సౌకర్యం ఎలా ఉందో కూడా అర్థమవుతుంది. ఈ వనరుల లెక్కింపుకు సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణ పొందిన సిబ్బంది సర్వే చేస్తారు. సిపిఓ అధికారులే కాకుండా రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులు లెక్కింపు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, సిపిఓ కన్వీనర్ గా వ్యవహరిస్తారు. గ్రామ పరిపాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ టెక్నీషియన్లు, చిన్న నీటి వనరుల లెక్కింపు చేస్తున్నారు. వీరిని సమన్వయం చేసే బాధ్యతలను జిల్లాలోని మండల రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ప్రతిరోజు సర్వేలో సేకరించిన వివరాలను వెంటనే యాప్ లో నమోదు చేస్తారు. ఆన్లైన్లో కూడా నమోదు చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో 1,071 చెరువులు ఉన్నాయి. చెరువులన్నీ ఈ సంవత్సరం నిండుకుండల్లా ఉన్నాయి. ప్రతి సంవత్సరం వేసవిలో చెరువుల మరమ్మతులు చేస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువుల మరమ్మతులకు, పునరుద్ధరణకు పూనుకుంది. చెరువుల్లో పూడిక తొలగింపు, చెరువు కట్టలు బలహీనంగా ఉంటే పటిష్టంగా తయారు చేయడం, తూముల మరమ్మతులు, కంపచెట్ల తొలగింపు తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు. దీంతో చెరువుల్లో నీటి సామర్థ్యం కూడా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా చెరువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది. గ్రామాల్లో ఎక్కువ శాతం మంది రైతులు చెరువుల కింద వరి ఇతర పంటలు సాగు చేస్తున్నారు. రెండు పంటలు కూడా చెరువుల కింద సాగు చేసే రైతులు ఉన్నారు. దీంతో రైతులకు ఇబ్బంది కలగకుండా చెరువులను మరింత పటిష్టంగా తయారు చేసేందుకు ప్రతి సంవత్సరము వేసవికాలంలో మరమ్మతులు జరిపిస్తున్నారు. పలుచోట్ల చెరువులు ఆక్రమణకు గురికాగా అధికారులు అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటున్నారు. చెరువులు ఆక్రమణకు గురైతే వాటి కింద నిర్దేశించిన ఎకరాలకు నీరందని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే పలువురు ఫిర్యాదు మేరకు అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేస్తూ చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నారు. చిన్న నీటి వనరుల ప్రాధాన్యత అధికంగా ఉండటంతో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. వేసవి కాలంలో తాగు నీటి సమస్య ఏర్పడకుండా ఉండాలంటే చెరువుల్లో సామర్థ్యానికి తగ్గట్లు నీరు ఉండాలి.

# హనుమాన్ దీక్ష విద్యార్థికి అవమానం !!

**ఉపాధ్యాయుడిపై చర్యలు కోరిన బిజెపి నాయకులు**

**మునుగోడు మండలం పలివెల పాఠశాలలో వివాదాస్పద ఘటన**

**జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు, అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**

గట్టుప్పల్( మునుగోడు) ప్రభాతవార్త: మునుగోడు మండలం పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హనుమాన్ దీక్ష తీసుకున్న పదవ తరగతి విద్యార్థి కొండేటి శివ శంకర్‌పై తెలుగు ఉపాధ్యాయుడు నరసింహ అవమానకరంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపింది. గత సోమవారం (10112025) రోజున హనుమాన్ మాల ధారణలో పాఠశాలకు వచ్చిన విద్యార్థిని "మాల వేసుకుని పాఠశాలకు రావొద్దు, మాల తీసి యూనిఫాం వేసుకుని రా" అని ఉపాధ్యాయుడు దురుసుగా మందలించినట్లు సమాచారం. విద్యార్థిని తల్లిదండ్రులకు ఫోన్ చేసి బెదిరించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. హిందూ మత భావాలను అవమానించిన ఈ సంఘటనపై



జనతా పార్టీ నాయకులు మండల స్థాయిలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ గారు అందుబాటులో లేని కారణంగా అదనపు కలెక్టర్ శ్రీ శ్రీనివాస్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు శ్రీ గోలి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మండల వెంకన్న, నల్లగొండ పట్టణ అధ్యక్షులు శ్రీ మిర్యాల వెంకటేశం, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు నవీన్ రెడ్డి, శాంతి స్వరూప్, శివరామకృష్ణ, దాసరి కృష్ణ, మేకల అనిల్, పులకరం బిక్షం, దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఆగని అక్రమ దందా

**(మొదటి పేజీ తరువాయి..)**

**అడ్డదారులు తొక్కుతున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు..**

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బరువులు తగ్గించడం, రికార్డుల్లో తారుమార్లు చేయడం, వాహనాల మార్పిడి, ట్రక్ షీట్లు మారుస్తూ బస్తాలను రహస్యంగా మళ్లించడం వంటి అక్రమాలు కొత్త క్రమంగా మారాయి. కొంతమంది ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అధికారుల కళ్ళకు గంతలు కడుతూ బహటంగానే కొనుగోలు కేంద్రాల్లోనే తూకం వేసిన బస్తాలను దారిమల్లిస్తూ మిల్లులలోకి ధాన్యాన్ని ఎగుమతి చేసే సందర్భంలో వాహనాల్లో కి తక్కువ బస్తాలను వేయిస్తూ ఎక్కువ మొత్తంలో బస్తాలను వేసినట్టు ట్రక్ షీట్లల్లో వివరాలను పొందుపరుస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ కొనుగోలు మాల్ వ్యవహారాల అక్రమాల దందా వేబ్రిడ్జిల భూకం వేసే సందర్భంలో అడ్డంగా దొరికిపోతున్న సంఘటనలు ఆలస్యంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని చౌదర్ పల్లి, పోచంపల్లి మండలం శివారెడ్డి గూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చాయి. ఈ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను ఐకెపి నిర్వాహకులకు అప్పగించారు. ఇదిలా ఉంటే చౌదరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నూలు భద్రప్ప 163 ,గుర్రం అనంతరెడ్డి 124 ,గుమ్మడి ముత్యంరెడ్డి 352 ,కుకుట్ల రమేష్ 59 ,గుమ్మడి రాఘవరెడ్డి 164 ,లావుడియా స్వరూప 47 బస్తాల చొప్పున ధాన్యాన్ని తూకం వేసినట్లు ట్రక్ షీట్ నెంబర్ 47752లో వివరాలను పొందుపరిచి బుధవారం సాయంత్రం భువనగిరి మండల కేంద్రంలోని వినోద రైస్ మిల్లుకు టీజీ 30,టి 3222 అనే వాహనం లోపంపించారు. పంపిన ధాన్యాన్ని వేబ్రిడ్జి మీద తూకం వేయగా భారీవ్యత్యాసంతోకంలో కనపడింది. విషయం తెలుసుకున్న మిల్లు యజమాని సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వచ్చేవరకు సదరు ధాన్యాన్ని తూకం వేయకుండా మిల్లులో నిలిపివేయడంతో అగా మేఘాల మీద కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తప్పు తమ వద్దనే జరిగిందని, సదరు తక్కువ వచ్చిన 21 బస్తాలు కొనుగోలు కేంద్రంలోని ఉన్నాయని వాస్తవ సంఘటన మిల్లు యజమానికి విన్నపించుకున్నారు. నేను ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేస్తానని మిల్లు యజమాని గట్టిగా నిలదీయడంతో అసలు బండారం వెలుగులోకి వచ్చింది. బుధవారం సాయంత్రం పంపిన ట్రక్ షీట్లో పొందుపరిచిన నూలు భద్రప్ప అనేరైతుకు 163 బస్తాలకు బదులు 158, గుర్రం అనంతరెడ్డికి చెందిన 124 బస్తాల్లో 120 బస్తాలుగా, గుమ్మడి ముత్యంరెడ్డికి చెందిన 352 బస్తాలకు బదులుగా 347 గా, కుకుట్ల రమేష్ చెందిన 59 బస్తాలకుగాను 57 బస్తాలుగా ,గుమ్మడి రాఘవరెడ్డికి చెందిన 164 బస్తాలకుగాను 161 బస్తాలుగా, లావుడియా స్వరూపకు చెందిన 47 బస్తాలకు బదులుగా 45 బస్తాలుగా మొత్తం 909 బస్తాల్లో తక్కువ వచ్చిన 21 బస్తాలను తగ్గిస్తూ 888 బస్తాలుగా నమోదు చేస్తూ మరో ట్రక్ షిట్ నెంబరు 45754 పొందుపరిచి రాజి కుదుర్చుకున్నారు ఇదిలా ఉంటే బోనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో ని ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి బుధవారం సాయంత్రం ఇదే వినోద రైస్ మిల్క్ వచ్చిన వాహనం నెంబర్ టిఎస్ 31 టీ 3917 లో వచ్చిన బస్తాల సంఖ్యకు తూకానికి వారి వ్యత్యాసం రావడంతో అనుమానం వచ్చిన మిల్లు యజమాని వే బ్రిడ్జి బిల్లును పరిశీలించగా 61 బస్తాల బరువు తక్కువ రావడంతో తీవ్ర గందరగోళం గురయ్యారు. కేంద్రాల నిర్వాహకులు వచ్చి జరిగిన సంఘటనకు బాధ్యులు ఎవరో చెప్పాలని, అప్పటివరకు సదరు గ్రామం నుండి వచ్చిన దాన్యాన్ని దించుకో బోమని కరాకండిగా తేల్చి చెప్పడంతో కొనుగోలు కేంద్రాల నిర్వహణ గందరగోళం మొదలైంది ఈ విషయంపై వాస్తవ విషయం వెలుగులోకి రావాల్సి ఉంది. పోచంపల్లి మండలంలోని శివారెడ్డి గూడెంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన వాహనంలో 16 బస్తాలను తక్కువ వేసి మీల్లుకు పంపారు. వే బ్రిడ్జి తూకంలో భారీ వ్యత్యాసం రావడంతో సదరు తక్కువ వచ్చిన బస్తాలు కొనుగోలు కేంద్రం వద్దనే ఉన్నాయని ,శుక్రవారం ఉదయం తీసుకొచ్చి మిల్లులో అప్పగిస్తామని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు లిఖిత పూర్వకంగా భరోసా ఇవ్వడంతో మిల్లు యజమాని సదరు ధాన్యం బస్తాలను దిగుమతి చేశారు. వలిగొండ మండలం సంగెం గ్రామంలో సైతం మిల్లులకు తూకం వేసే బస్తాలను ఎగుమతి చేయడంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అవకతవకుల పాల్పడుతున్నారన్న ఆరోపణలు నిజమని తేలిన సంఘటన మరొక ముందే యాదాద్రి భువనగిరి జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు బస్తాల ను ఎగుమతి చేయడంలో అవకతవకలకు పాల్పడుతున్న విషయం బట్టబయలు సంఘటన అధికార యంత్రంగానే కుదిపేసినట్లయ్యిింది.

**పక్కదారి పడుతున్న ధాన్యం బస్తాలు...**

కేంద్రాల నుండి గోదాములకు వెళ్లాల్సిన బస్తాలు రాత్రివేళల్లో పక్కదారుల్లోఅదృశ్యమవుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారులు పర్యటించే సమయానికి ముందుగానే ట్రక్ షీట్లు మార్చి దారిమళ్లిన బస్తాలను రూల్ ఫాలో అయ్యాం" అనే రికార్డులతో కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.ధాన్యం సెంటర్లలో అవినీతి పెరగడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. మేము పంట పండించి కేంద్రానికి తెస్తే ధరకోసం వారం రోజులు తిరగాలని,చివరికి బస్తాలు ఎక్కడికి వెళ్తున్నాయో కూడా మాకు తెలియదని ఒక రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వాస్తవంగా సీజన్ కు ముందే జిల్లా కలెక్టర్ రైతులు పండించే చివరి గింజ కొనే వరకు పారదర్శకంగా కొనుగోలు కేంద్రాలను నిర్వహించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా రెవిన్యూ అధరపు కలెక్టర్, డి ఎం సివిల్ సప్లై మేనేజర్ ,సివిల్ సప్లై శాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా సహకార శాఖ అధికారి నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నప్పటికీ కొంతమంది కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బరితెగించి అక్రమాలకు పాల్పడుతున్న తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 307 కొనుగోలు కేంద్రాల్లో సుమారుగా 11వేల526 మంది రైతుల నుంచి 93,286 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# అదుపు తప్పి కూలీల ఆటో బోల్తా

**16 మందికి తీవ్ర గాయాలు , ఒకరి పరిస్థితి విషమం**
**క్షతగాత్రులను దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలింపు**
**బాధితులు పీఏ పల్లి (మం), పెద్దగుమ్మడం గ్రామస్థులు.**
**పత్తి తీసేందుకు కాచరాజుపల్లి వెళ్తుండగా ఘటన.**







**నేరేడుగొమ్ము(పెద్ద అడిశర్లపల్లి)13,నవంబర్ ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తూ ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో 16 మందికి తీవ్ర గాయాలు ఒకరికి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలంలో గురువారం నాడు చోటు చేసుకుంది... వివరాల్లోకి వెళితే పీఏ పల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామానికి చెందిన సుమారు 18 మంది కూలీలు పత్తి తీసేందుకు కాసురాజు పల్లి గ్రామానికి వెళుతుండగా మార్గ మధ్యలో బుగ్గ తండా వద్ద ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టడం 16 మంది కి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నది, స్థానికులు పోలీసులకు సమాచారం తెలపడం నేరేడుగొమ్ము పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, నేరేడుగొమ్ము ఎస్సై కె. నాగేంద్ర మాట్లాడుతూ గాయపడిన వారిలో పీఏ పల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామానికి చెందిన మోనిక, కన్నమ్మ, సునంద కమలమ్మ చింటూ అంజమ్మ వెంకటయ్య రమేష్ అరవింద్ వెంకటేశులమ్మ అఖిల రమణ ఉన్నారని ఆయన తెలిపారు, సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి కూలీలను పెట్టించడం వల్ల ఈ ప్రమాదం జరిగింది, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.నాగేంద్ర అన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీలో అవకతవకలు.

**.....1.40లక్షల చేప పిల్లలకు వచ్చింది 13 వేలు పిల్లలు......**
**చేప పిల్లలను వెనక్కి పంపిన సొసైటీ సభ్యులు**



*నేరేడుచర్లనవంబర్ 13 : ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం చెరువుకు కేటాయించిన ఉచితంగా చేసే చేప పిల్లలు తక్కువగా పంపించడంతో అవకతవకలు జరుగుతున్నాయని ఆందోళన చేపట్టి చేప పిల్లలను వెనక్కి పంపిన సంఘటన గురువారం సాయంత్రం చెల్లె పెల్లిలో జరిగింది. మత్స్య సహకార సొసైటీ సభ్యుల వివరాల ప్రకారం గురువారం మండలంలోని చిలేపల్లి ఊర చెరువు, చింతకుంట్ల చెరువులో చేప పిల్లలు పోయడానికి వచ్చిన లారీని వెనక్కి పంపించారు. ఈ రెండు చెరువుల మీద ప్రతి సంవత్సరం .3.50 లక్షలు ప్రభుత్వానికి చెల్లిస్తున్నామని, చిల్లేపల్లి చెరువుకు 1.44 లక్షల చేప పిల్లలు, చింతకుంట్ల చెరువుకు 1.20 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయాల్సి ఉండన్నారు. కాని గురువారం చేప పిల్లలను చెరువులో వదలడానికి వచ్చిన లారీని అనుమానం వచ్చి పరిశీలించగా ఒక డ్రమ్ములో కేవలం 1800 చేప పిల్లలు మాత్రమే ఉన్నాయని, ఈ విధంగా 10 డ్రమ్ముల్లో 13వేల పిల్లలు మాత్రమే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు కేటాయించిన చేప పిల్లలు తీసుకొని రావాలని సొసైటీల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసి లారీని వెనకకు పంపించారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సొసైటీకి కేటాయించిన చేప పిల్లలను వెంటనే సరఫరా చేయాలని సంఘం సభ్యులు కోరుతున్నారు. ఆందోళన చేపట్టిన వారిలో సొసైటీ సంఘం చైర్మన్ నల్ల మేకల వెంకయ్య కార్యదర్శి పిట్టల గోవిందు, ఉపాధ్యక్షులు బయ్య నరసయ్య, సభ్యులు లచ్చయ్య, నాగరాజు, కృష్ణ, శంకర్ తదితరులు ఉన్నారు.

# మత్స్య కార్మికుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

*గరిడేపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త :*

మత్స్య కార్మికుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. మండలంలోని రాయని గూడెం సూరల దేవి చెరువులో గురువారం 100!! సబ్సిడీతో ప్రభుత్వం అందించిన చేప పిల్లలను ఆయన వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులపై ఆధారపడి జీవిస్తున్న మత్స్య కార్మికుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిందని ఆయన తెలిపారు. దీనిలో భాగంగానే మండలంలోని అన్ని చెరువుల్లో సబ్సిడీతో ప్రభుత్వం చేప పిల్లలను అందజేస్తుందని తెలిపారు. మత్స్య కార్మికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చేప పిల్లల అభివృద్ధి కోసం కృషి చేయాలని తద్వారా వారి కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటూరు రామాంజిగౌడ్, మాజీ ఎంపీటీసీ బాల్ దూరి సందీప్, మైనారిటీ సంఘం నాయకులు చాంద్ పాషా, మండల వ్యవసాయ అధికారి ప్రయత్నం కుమార్, ఎంపీ ఓ ఇబ్రహీం, కార్యదర్శి సునీత, చెరువు సంఘం చైర్మన్ వాడపల్లి నరసయ్య, మాజీ సర్పంచ్ దేవదానం, అశోక్, ఎర్ర ప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది కొండ సైదులు,, విశాఖ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని,ప్రతి విద్యార్థి పట్ల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించా లని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మండలం లోని మేడిపల్లి క్రాసింగ్ వద్ద గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే సంజయ్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ పాఠశాల ప్రిన్సిపాల్తో మాట్లాడి పాఠశాల కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకుని, ఉపాధ్యాయుల రిజిస్టర్ను పరిశీలించి,ఏ తరగతుల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయో సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థు లతో మాట్లాడుతూ.. చదువులో విద్యార్థులు ముందుండి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని ప్రోత్స హించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుపడేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో వసతుల కల్పన గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు సౌకర్యాలను కల్పించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.



# నేరాలు-దారుణాలు

## పరిమితికి మించి ఆటోలో ప్రయాణం ప్రమాదకరం

*హుజూర్ నగర్ క్రైమ్ ,నవంబర్ 13 , ప్రభాతవార్త:*



పరిమితికి మించి కిక్కరిసిన ఆటో ల లో ప్రయాణం ప్రమాదకరమని హుజూర్ నగర్ సి ఐ చరమందరాజు అన్నారు . పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం లో భాగంగా గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని ఎఫ్ సి ఐ గోదాముల వద్ద కూలీలకు ,ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా సి ఐ మాట్లాడుతూ సరుకు రవాణాకు ఉపయోగించాల్సిన ఆటోలలో వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు ప్రయాణించవద్దని అన్నారు . డ్రైవర్లు పరిమితికి మించిన ప్రయాణికులతో మితిమీరిన వేగంతో ఆటో లను నడపొద్దన్నారు . వేగం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో, రహదారులపై మూల మలుపుల్లో బోల్తా పడటం, ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ప్రమాదాలు జరగుతున్నాయని చెప్పారు . ప్రయాణ సమయంలో మూలమలుపుల వద్ద ఇండికేటర్స్ ఉపయోగించాలని సూచించారు .ఆటోలకు సరైన పత్రాలు, డ్రైవర్లకు లైసెన్సులు ఉండాలని , వాహనాలు కండిషన్ లో ఉండాలని , మైనర్స్ కు వాహనాలు ఇవ్వొదని అన్నారు . డ్రైవర్లు నిద్ర మత్తులో, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని చెప్పారు . ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయవద్దని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మోహన్ బాబు , సిబ్బంది, ఆటో డ్రైవర్లు ,కూలీలు పాల్గొన్నారు.

## రైతు సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో రైతులు ఏర్పాటు చేసుకున్న సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు, ఈ మేరకు గురువారంచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, గ్రామంలోని రైతులు ఐక్యమత్యంతో ఉండి, పండించిన పంట ధాన్యాన్ని విక్రయించేందుకు వీలుగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు దారం ఆది రెడ్డి, పోతాని రవి, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి, మద్దుట్ల మాజీ సర్పంచ్ కెళ్లేటి మల్లమ్మ, ,రమేష్, అరుణ్ రావు, శరత్ ,మహిపాల్ రావు, నక్క అనిల్, కంచర్ల లక్ష్మణ చారి ,కిషన్ రెడ్డి, శ్రీకాంత్, భూమన్న పాల్గొన్నారు


**IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT & SESSIONS JUDGE: AT L.B. NAGAR, R.R. DISTRICT**
**O.S. No. 51 OF 2013**

BETWEEN:
**Sri Gundla Mallesha (Died per Lr's)**
**Sri Gundla Balamma & 4 others.**
**...Plaintiffs**

AND
**Sri Gundla Pochaiah (Died per Lrs')**
**& 14 ors. ...Defendants**

**NOTICE**

TO,
**1. Mallela Mallesh,** S/o Yadaiah, Aged about 48 yrs, Occ; Agriculture, R/o 2-100, Pillaipalli Village, Pochampalli Mandal, Nalgonda Dist. **(DEFENDANT NO.12 )**
**2. Mallela Ashok** S/o Yadaiah, Aged 39 yrs, Occ: Agriculture, R/o 2-100, Pillaipally Village, Pochampally Mandal, Nalgonda Dist. **(DEFENDANT NO. 14)**

Please take notice that the above named plaintiffs have filed a suit for Partition and Separate Possession Vide O.S. No. 51 of 2013, the said suit is posted to **27-11-2025** for your appearance, appear before the Hon'ble I ADDL DISTRICT & SESSIONS JUDGE: AT L.B. NAGAR, R.R. DISTRICT, on **27-11-2025 at 10:30 AM,** either in person or through your counsel. Failing which order will be passed on your absence.

(BY ORDER OF THE COURT)

**M/s Vennamraj Venkateshwar Rao, Vennamraj Vijay Kumar, & Vennamraj Pranay Kumar,**
**Advocates,**
OFFICE: 110 & 111, 1ST FLOOR, JADE ARCADE COMPLEX, M.G ROAD, PARADISE CIRCLE,, SECUNDERBAAD.50003.

## ప్రజానాట్యమండలి కోదాడ డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలి



**మునగాల , నవంబర్ 13, ప్రభాతవార్త :**

ఈ నెల 16వ తారీఖున కోదాడ పట్టణంలో జరిగే ప్రజానాట్యమండలి డివిజన్ మహా సభలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి.రాంబాబు కోరారు. ప్రజానాట్యమండలి 1943లో స్థాపించబడి నేటికీ 82 వసంతాలుఅయిందన్నారు. అవిశ్రాంత ప్రస్థానం ప్రజానాట్య మండలి దేశంలోనే అత్యధిక సాంస్కృతిక బృందాలు ప్రజలను చైతన్య పరచడంలో ముందున్నారన్నారు. విద్యాభివృద్ధి, మూఢనమ్మకాల నుంచి ప్రజలను చైతన్యం చేయడంలో ముందున్నారన్నారు. మండల పరిధిలోని నేలమర్రి లో మహాసభవిజయంతానికే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ప్రజానాట్యమండలి మాజీ డివిజన్ కార్యదర్శి బచ్చలకూర స్వరాజ్యం, కళాకారులు బి నాగమణి, బి మంగమ్మ ,బి లింగమ్మ ,బి ఎల్లమ్మ ,బి సురేష్ ,బి హరీష్ బి ప్రసాద్ డివైఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్షులు బి సురేందర్, బి గోవర్ధన్ ,ఆర్ లక్ష్మి ్మ, బి భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటరత్నం మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

**మునగాల ,నవంబర్ 13, ప్రభాతవార్త :**

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రాంపంగు వెంకటరత్నం మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. గురువారం నేలమర్రి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రాంపంగు వెంకటరత్నం (80) అనారోగ్యంతో మృతి చెందారు. మృత దేహం పై సిపిఎం పార్టీ ఎర్రజెండాను కప్పి వారికి విప్లవ జోహార్లు అర్పించారు. తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం,ఎర్రజెండా నాయకత్వాన అనేక ప్రజా పోరాటాలలో పేద పక్షాన ప్రజలకు అండా నిలిచి కష్టజీవుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా పార్టీ మార్గమని ఎంచుకున్నారన్నారు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బట్టుపల్లి ఉపేందర్, మండవ వెంకటాద్రి, ఎం గోపయ్య, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు బి రాంబాబు, వ్యకాస జిల్లా నాయకులు బి రామ్ చరణ్,సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు బట్టు పల్లి సుందరయ్య, బి సుధాకర్,కె కోటయ్య, బి మాధవి, మదార్ సికిందర్, మల్సూర్, బి నరేష్, రాములు, వెంకటేశ్వర్లు, ఎస్.కె నబి, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పరీక్షతో పాటు ఆటల పోటీల నిర్వహణ



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 13:**

అనుముల మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాచారం కాంప్లెక్స్ స్థాయి ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ప్రతిభా పరీక్షతోపాటు వివిధ రకాల ఆటల పోటీల నిర్వహణ కార్యక్రమం గురువారం కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నాగిరెడ్డి ఆధ్వర్యంలో మండల విద్యాధికారి గుండ కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ పోటీలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులను ఉత్తేజ పరిచారు. అదేవిధంగా స్థానిక కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి మాట్లాడుతూ జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ పోటీలలో ప్రతి ఒక్క విద్యార్థి తమ ప్రతిభాపాటవాలను వెలికి తీసే విధంగా సంబంధిత ప్రాథమిక పాఠశాలల

## ఖాతాదారులకు భీమా భద్రత



**కోదాడ, నవంబర్ 13, ప్రభాతవార్త :**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో సేవింగ్స్ ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బీమా పథకాలతో పాటు బ్యాంక్ తక్కువ ప్రీమియంతో అందించే భీమా ను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ నారాయణ నాయక్ అన్నారు. గురువారం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖమ్మం క్రాస్ రోడ్ శాఖ లో ఖాతా కలిగి ఉన్న గుండు రవి ఇటీవల మరణించడంతో బ్యాంకు భీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును నామిని అయిన భార్య గుండు శిరీష కు అందించి మాట్లాడారు. కేవలం సంవత్సరానికి 350 రూపాయలతో 2 లక్షల రూపాయల జీవిత బీమా పథకం అందుబాటులో ఉందని, సేవింగ్స్ ఖాతా ఉన్న ఖాతాదారులు 10 లక్షల రూపాయల వరకు తక్కువ ప్రీమియంతో భీమాను పొందవచ్చని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



**కోదాడ, నవంబర్ 13, ప్రభాతవార్త :**

మాదకద్రవ్యాల ప్రభావం నుంచి సమాజాన్ని దూరంగా ఉంచడం కోసం ప్రతి యువకుడు బాధ్యత తీసుకోవాలని, విద్యార్థులతో పాటు తమ స్నేహితులను కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు చేయాలని బి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ల ప్రేమానంద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక లోటస్ పాఠశాలలో జరిగిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సమాజంలో మద్యపానం,ధూమపానం, గంజాయికి లకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన, చైతన్యమయమైన భారత నిర్మాణానికి తోడ్పడాలని ఆకాంక్షి ంచారు. మాదకద్రవ్యాల వాడకం నేటి యువతలో వేగంగా పెరుగుతోందని, అది వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి ముప్పుగా మారుతోందన్నారు. డ్రగ్స్, సిగరెట్, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉంటేనే ఆరోగ్యం, భవిష్యత్తు కాపాడబడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో లోటస్ స్కూల్ సిబ్బంది, తీళీనీ। కోదాడ నియోజకవర్గ ఉపాధ్యకులు హేమంత్ క్రిష్ణ, అంచ శివ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న ఆర్యవైశ్య కార్తీక వన మహోత్సవం

**కోదాడ, నవంబర్ 13, ప్రభాతవార్త:**



ఈనెల 16న ఆదివారం ఆర్యవైశ్య కార్తీక వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు గురువారం తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రామిరెడ్డి పాలెం లో గల నాగు బండి లక్ష్మయ్య తోటలో వన మహోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు, సామూహిక భోజన కార్యక్రమాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఆర్య వైశ్యులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ నాయకులు గరినే శ్రీధర్, వంగవీటి శ్రీనివాసరావు, తవిడిశెట్టి నాగేశ్వరరావు, గాదంశెట్టి శ్రీనివాసరావు, యాదా శ్రీనివాసరావు, లక్ష్మణరావు, యాద సుధాకర్, రామారావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి




**నడిగూడెం, నవంబర్ 13, ప్రభాతవార్త :**

ఈనెల 24, 25 తేదీలలో సూర్యపేట పట్టణంలో జరిగే సీఐటీయ జిల్లా నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. సమస్యల సాధనకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. మండల సిఐటియు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా మల్లెల వెంకన్న, కో కన్వీనర్ గా చిమట నాగరాజు, సభ్యులుగా కాంపాటి ఉపేందర్, భద్రయ్య, నాగరాజు, సుభాని లను ఎన్నుకున్నారు. మహాసభలకు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

## రూ. 20 వేలు ఆర్థిక సహాయం



**నడిగూడెం, నవంబర్ 13, ప్రభాతవార్త :**

మండలంలోని ఈకే పేట గ్రామానికి చెందిన ఆర్ఎంపి కె. రమేష్ అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకోవడంతో మండలంలోని ఆర్ఎంపీల తరఫున వైద్యం నిమిత్తం రమేష్ కు రూ. 20వేల రూపాయలు ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భుజంగరావు, ప్రధాన కార్యదర్శి వెంకన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటప్పయ్య, మండల అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కర్, కార్యదర్శి ఉపేందర్, కోశాధికారి నవీన్, సభ్యులు ఎస్.కె. బడే మియా, లక్ష్మీ ్మనారాయణ గౌడ్, నాగభూషణం, రఫీ, పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశం కల్పించాలని వినతి

**నడిగూడెం, నవంబర్ 13, ప్రభాతవార్త**

:ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగ అవకాశం కల్పించాలని మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన కుంభజడ సుగుణమ్మ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పంపిన వినతి పత్రంలో కోరారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసినట్లు నిరుపేద కుటుంబంలో జన్మించినట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగ అవకాశము కల్పించాలని ఆమె కోరారు. ఏదో ఒక శాఖలో అటెండర్ గా పనిచేసే అవకాశం ఇవ్వాలన్నారు. స్పందించిన మంత్రి వినతి పత్రంపై పరిశీలించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు రాసినట్లు సుగుణమ్మ తెలిపారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదం లో ఇద్దరి పరిస్థితి విషమం

**మునగాల, నవంబర్ 13, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో ఇరువురి పరిస్థితి విషమంగా మారిన సంఘటన మండల పరిధిలోని ఆకుపాముల లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే సూర్యాపేట నుండి కోదాడ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ముందుగా వెళుతున్న డీసీఎం ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం పైన ఉన్న ఇరువురు పరిస్థితి విషమంగా మారింది. క్షతగాత్రులను 108 సహాయంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించినట్లు తెలిసింది. కోదాడ మండలం తమ్మర గ్రామానికి చెందిన వారిని గుర్తించారు. పూర్తి వివరాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత: ఎమ్మెల్సీ కోటిరెడ్డి.!!



*!హాలియా (తిరుమలగిరి సాగర్) నవంబర్ 13 ప్రభాతవార్త:*

మండలం పరిధిలోని ఎల్లాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు....శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన....నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ సందర్భంగా....ఎమ్మెల్సీ ని అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఒక మారుమూల గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయం మరియు విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తదనంతరం నిర్వాహకులు ఎమ్మెల్సీ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో.....అయ్యప్ప గురు స్వామి మండల గోవిందు యాదవ్, మాజీ యం.పి.టి.సి గుండెబోయిన అంజి యాదవ్, మాజీ సర్పంచ్ పురుషోత్తం యాదవ్, గ్రామ పెద్దలు భాషం వెంకటేశ్వర్లు యాదవ్, రావులపాటి గురువయ్య యాదవ్, గంగరాజు యాదవ్, న్యాయవాది జిల్లేపల్లి శ్రీనివాస్, మేకల ప్రభాకర్ పెద్ద బోయిన అశోక్ యాదవ్, రాజు యాదవ్, కేతపల్లి ఏసు, పెద్దమామ మధు, రావులపాటి సైదులు, మరియు గ్రామస్తులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వడం సరికాదు



*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 13:*

మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వడం సరికాదని, మైనర్లు వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. గురువారం హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు పది మంది మైనర్లను వాహనాలు నడపడాన్ని గుర్తించి వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అదేవిధంగా సదరు వాహనాలకు జరిమానాలను విధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతలో భాగంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా వారిని చైతన్యం చేయాలని అందరికీ అవగాహన కల్పించాలని ప్రజలను కోరారు.

## విద్యార్థులను అభినందించిన ఎంఈఓ



*పెద్దవూర నవంబర్ 13 ప్రభాతవార్త*

ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్వి కాలేజీ సూర్యాపేటలో జరిగిన రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పెద్దవూర జడ్పీహెచ్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు డిస్కస్ ఆడిల్స్, హామర్ త్రో, త్రిపుల్ జంప్ ఆటల విభాగాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను ఎంఈఓ తరి రాము అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించే విధంగా విద్యార్థిని విద్యార్థులను తయారు చేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను అభినందించారు. పోటీల్లో రాణించినవారు మేరీ గ్లాడియస్, రాజేశ్వరి, తంజీల, నందిని, జమున, నరేందర్, సురేష్, శివ, కావ్య, తంజీల, అంజలి, పలు రంగాల్లో రాణించారని తెలిపారు.

## బుద్ధవనం అద్భుత నిర్మాణం ...గుజరాత్ ఎంపీ కేసరిదేవ్ సిన్హా



*హాలియా (నాగార్జునసాగర్,) ప్రభాతవార్త నవంబర్, 13:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం అద్భుత నిర్మాణం అని గుజరాత్ బిజెపి పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు



కేసరిదేవ్ సిన్హా ఝాల అన్నారు. బుధవారం రాత్రి నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించారు. అనంతరం మహాస్థూపం సమావేశం మందిరంలోని బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. వీరికి బుద్ధవనం ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర బుద్ధవనం విశేషాలను, వివరాలను తెలియచేసి బుద్ధవనం కండువాలతో సన్మానం చేసి బుద్ధవనం బ్రోచర్లను అందజేశారు. బుద్ధవనం నిర్మాణంలో పాల్గొన్న వారి అందరిని ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశపు సంస్కృతితో పాటు చరిత్రలో ప్రాధాన్యత ఉన్న అంశాన్ని బుద్ధవనం ద్వారా పునర్ నిర్మించడం అభినందనీయమైన విషయమని అన్నారు. గౌతమ బుద్ధుని జీవితాన్ని కండ్లకు కట్టినట్లుగా బుద్ధ వనములో శిల్పాల ద్వారా చూపించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఆయనతోపాటు నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి యువమోర్చా నాయకులు శాంతి స్వరూప్ తదితరులు ఉన్నారు.

## బీసీ గురుకులంలో ముగిసిన జిల్లా స్థాయి క్రీడలు..



*. హాలియా ( నాగార్జునసాగర్) ప్రభాత వార్త నవంబర్. 13*

మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో!!!ఈనె!!!ల11 నుండి 13 వరకు పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ ఆధ్వర్యంలో!!!ఘనంగా నిర్వహించిన అండర్ 14,!!!19 ఉమ్మడి జిల్లా క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. మొత్తం 16 జట్లు పాల్గొన్న ఈ క్రీడల్లో ఆయా జట్లు భిన్న ఫలితాలను రాబట్టాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి గ్లోబల్ హెల్త్ ఎంక్వయిరీ బిజినెస్ ఏషియా పసిఫిక్ అండ్ జపాన్!!!రీజనల్ మేనేజర్ డాక్టర్ చక్రపాణి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలలో!!!నిత్యం సాధన చేయాలని అందుకు కావలసిన సూచనలను శిక్షణలను ఉపాధ్యాయుల నుంచి విద్యార్థులు తీసుకోవాలని అన్నారు తాను చదువుకున్న పాఠశాలకు అతిథిగా వచ్చి బహుమతులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ పాఠశాలకు వచ్చినప్పుడు తనకు గతంలో తాను ఆడిన ఆటలు గుర్తుకొస్తున్నాయన్నారు. ఈ క్రీడల్లో అండర్ 14 విభాగంలో!!నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలకు చెందిన ఎం చరణ్ !!వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా నిలువగా టీం ఓవరాల్ ఛాంపియన్షిప్ గా కూడా నాగార్జునసాగర్ నిలిచింది. అదేవిధంగా అండర్ 19 విభాగంలో వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్షిప్ గా కొల్లి ముంతల పాడు పాఠశాలకు చెందిన శివలింగ స్వామి నిలవగా,!!!టీం ఓవరాల్ ఛాంపియన్షిప్ గా మునుగోడు నిలిచింది. ఇక మార్చ్ ఫాస్ట్ అండర్ 19 విభాగంలో నాగార్జునసాగర్ జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా రెండవ స్థానంలో!!!నాగారం జట్టు నిలిచింది. డిస్ ప్లే అండర్ 14 విభాగంలో!!!నాగార్జునసాగర్ జట్టు మొదటి స్థానంలో నిలవగా మూసి జట్టు రెండవ స్థానం తో సరిపెట్టుకుంది. ఈ కార్యక్రమంలో మునుగోడు పాఠశాల ప్రిన్సిపాల్!!!మధుసూదనా చారి నితీష్,!!!ఆంజనేయులు, మహేష్, ఏటిపి సంతోష్, డిప్యూటీ వార్డెన్ అజయ్ చంద్ర పాఠశాల ఉపాధ్యాయులు కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు



*పెద్దవూర,నవంబర్ 13 ప్రభాతవార్త*

గిరిజన తండాల్లో మౌలిక వసతుల సదుపాయాల కల్పన ద్వారా గిరిజన ప్రజల జీవన నైపుణ్యాల పెంపుదల ధ్యేయమే లక్ష ్యంగా పీఎం ధర్తీ అభ.. ఆది కర్మయోగి అభియాన్ మండల పరిధిలోని కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి పీఎం జన్ జాతీయ గౌరవ్ వర్ష " దివస్ ను నీమా నాయక్ తండ, పాల్తీ తండా, పర్వేదుల, జయరాం తండా, నాయన వాణికుంట తండా, చలకుర్తి, పొట్టివాని తండా, చింతపల్లి తదితర గ్రామపంచాయతీలలో ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దవూర మండల బ్లాక్ మాస్టర్ ట్రైనర్ కొల్లు బాలకృష్ణ మాట్లాడుతూ గిరిజన తండాల్లో మౌలిక వసతులను కల్పించడమే ఈ ఆది కర్మయోగి అభ్యాన్ పథకం ముఖ్య ఉద్దేశమని, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ఈ పథకం యొక్క ప్రయోజనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని విలేజ్ యాక్షన్ ప్లాన్ రూపొందించడం ద్వారా ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించినటువంటి ప్రతిపాదిత పనులకు అంచనాలను రూపొందించి, బడ్జెట్ ప్రతిపాదనల కొరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా, మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ వారికి పంపబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాము, మెడికల్ ఆఫీసర్, డిస్టిక్ మాస్టర్ ట్రైనర్ నగేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏ దీక్షి త్ , అంగన్వాడి సూపర్వైజర్ వెంకాయమ్మ,, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, అంగన్వాడీస్, ఆశలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.




*త్రిపురారం, నవంబర్ 13. ప్రభాతవార్త:*

పాత పెన్షన్ పునరుద్ధరణతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని టీఎ ఎంపికైనస్ యుటిఎఫ్ మండల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కట్ల మధుసూదన్ జొన్నలగడ్డ సైదులు లు అన్నారు. గురువారం మిర్యాలగూడ లోని టీచర్స్ భవన్ లో సగం రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసా చారి ల ఆధ్వర్యంలో జరిగిన మండల మహాసభ ఎన్నికల్లో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న బిఏ లతోపాటు వేతన స్థిరీకరణ ఒప్పందాలను పాములు పరచడంలో క్రియాశీలకంగా వ్యవస్థమన్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యక్షులుగా ఎంపికైన అర్వే న బోయిన వెంకన్న, దుస్సా మహేశ్వరి, కోశాధికారిగా ఏ దశరథ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా లావుడి శ్రీహరి లను ఎన్నుకో గా వారిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, చిన్న వెంకన్న, గుండా వేదశ్రీ, సీనియర్ నాయకులు నరసరాజు, వెంకటరెడ్డి, అంజి బాబు, హనుమా నాయక్, శివ శంకర్, సైదులు, మడుపు శ్రీనివాస్, మోతిలాల్ లతోపాటు వివిధ

# ఇండ్లు, అభివృద్ధి పనుల నిర్మాణం వేగవంతం చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త:*

నిరుపేదల సొంటింటి కలను నేరెవెర్చేందుకు సింగిల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించా రు. హుజూర్ నగర్ మున్సి పాలిటీ పరిధిలోని రామ స్వామి గుట్ట వద్ద నిర్మి స్తున్న సింగిల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణ పనులను గురువారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పర్యవేక్షి ంచారు. కలెక్టర్ ఇందిరమ్మ కాలనీ మొత్తం తిరుగుతూ సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను, అంతర్గత రోడ్లను అలాగే నిర్మాణంలో ఉన్న నీటి సంపూ, సెప్టిక్ ట్యాంక్, హాస్పిటల్ పనులు అలాగే విద్యుత్ సరఫరా లాంటి తదితర పనులు పరిశీలించడమే గాకుండా వేగ వంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించా రు. నాణ్యత లోపిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. సమీపంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడు తూ ఏటీసీ ద్వారా మంచి సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకొని ఉపాధి కల్పన పొంది జీవితంలో స్థిర పడాలని ఆకాంక్షి ంచారు. తదుపరి వేపలసింగారం పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రమును



ఆకస్మికంగా తనిఖీ చేసి సీరియల్ రిజిస్టర్ ను పరిశీలించి ఎంతమంది ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చారని అడగగా ఇప్పటి వరకు 14 మంది తెచ్చారని, తేమ శాతం 17 రాగానే ధాన్యం శుభ్రపర్చి కాంటా వేసి మిల్లులకు తరలిస్తున్నామని నిర్వా హకులు కలెక్టర్ కు వివ రించారు. అనంతరం హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడు తూ జిల్లాలో 338 కొనుగో లు కేంద్రాలను ప్రారంభించా మని రైతులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించా మని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కు రైతులు నాణ్య మైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్ పొందా లని కోరారు. జిల్లాలో ఇప్పటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెంటనే ట్యాబు ఎంట్రీ చేసి 48 గంటల లోపు రైతుల అకౌం ట్ లో డబ్బులు జమ అయ్యే లా చూస్తున్నామని తెలిపారు. హుజూర్ నగర్ పట్టణంలో ఫణి గిరి రామ స్వామి గుట్ట వద్ద 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు మంజూరయ్యాయని ఒక్కొ క్క బ్లాక్ కి 16 ఇండ్లు చొప్పున 135 బ్లాక్ లో 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపడు తున్నామని ఇప్పటికే 124 బ్లాక్ లలో 1984 ఇల్లులు పూర్తయ్యాయని, 11 బ్లాక్ లోని 176 ఇల్లులు స్లాబ్ పూర్తి చేసి గోడల పనులు జరుగుతున్నాయని వాటిని త్వరగా పూర్తి చేస్తామని, సెప్టిక్ ట్యాంక్, రెండు నీటి సంపులు, సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు పురోగతి లో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. డిగ్రీ కళాశా ల, జూనియర్ కళాశాల, ఆర్ !! బి అతిధి గృహం నిర్మాణ పనుల పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వ హించడం జరిగిందని తెలి పారు. జిల్లాలో భూ భారతి దరఖాస్తులు ఎప్పటికప్పు డు పరిష్కరిస్తున్నామని ప్రతి రోజు భూ భారతి, ధాన్యం కొనుగోలు పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఆర్డీఓ శ్రీనివాసులు, హౌజింగ్ పిడి సిధార్థ, ఎంపిడిఓ సుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డి ఈ జంగ య్య, డి టి నాగేందర్, ఏ ఈ సాయిరాం రెడ్డి, వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా, పి ఏ సి ఎస్ సి ఈ ఓ వీరబాబు, సెంటర్ ఇంచార్జి హరీష్ తదితరులు కలెక్టర్ వెంట

# విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

*హాలియా, ప్రభాత వార్త, నవంబర్ 13:*

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉన్నత స్థాయికి ఎదగాలని లైన్స్ క్లబ్ 320 ఇ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మదన్మోహన్ రేపాల అన్నారు. గురువారం అనుముల మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాచారం లో ప్రధానోపాధ్యాయులు ఎస్. నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ నోబుల్ వారు పాఠశాలకు చెందిన 200607 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు మాలె శంకర్ రెడ్డి, మక్కపాటి మనోహర్ రావు, కుందూరు పెద్దిరెడ్డి, దాస వరలక్షి ్మ, మురారి శెట్టి నవీన్, మాడుగుల నాగేశ్వరరావు సహాయ సహకారాలతో విద్యార్థిని విద్యార్థుల కోసం 55,000 వేల రూపాయల విలువైన 11 డ్యూయల్ డెస్క్ బెంచ్ లను బహుకరించారు. అనంతరం విద్యార్థులకు డెంటిస్ట్ డాక్టర్ ఒరుగంటి శ్రీనివాస్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల కోసం లైన్స్ క్లబ్ ఆఫ్ నోబుల్ మరింత




ఉత్సాహంగా పనిచేస్తుందని అలాగే యాచారం ఉన్నత పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తుందని ఇలాంటి అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు అందరూ చక్కగా ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని విద్యార్థులు కూడా మరొకరికి సహాయపడేలాగా తయారవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జెర్సీ కర్నాటి విష్ణు, నోబెల్ అధ్యక్షులు తంతెనపల్లి సైదులు, ట్రెజరర్ అయ్యప్ప రెడ్డి, సభ్యులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నృసింహుని ఆలయ భద్రతపై ఈఓ ఫోకస్..

## పోలీసు అధికారులతో ఈఓ వెంకట్రావు సమీక్ష

*యాదగిరిగుట్ట, నవంబర్ 13,ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయ భద్రతపై దేవస్థానం ఈవో ఎస్. వెంకట్రావు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. గురువారం ఏసీపీ, ఎస్.హెచ్.ఓ. , భద్రతా సిబ్బందితో సమావేశం నిర్వహించి, ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా ఏర్పాట్లు, రద్దీ నియంత్రణ చర్యలు సక్రమంగా ఉండేలా చూడాలని ఆయన ఆదేశించారు.ఆలయంలో బ్యాగేజ్ స్కానర్లు, వాహనాల తనిఖీ వ్యవస్థల ఏర్పాటు పై కూడా చర్చించి, ఆలయ భద్రతకు సంబంధించిన ప్రధాన అంశాలను తక్షణమే పరిష్కరించాలని సీఎస్ఓ. స్థానిక పోలీస్ అధికారులకు సూచించారు.అలాగే ఆలయ పరిసరాలలోని అన్ని లైటింగ్ వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలని, ఏదైనా లోపం ఉంటే వెంటనే మరమ్మతు చేసి ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు, తద్వారా రాత్రి సమయంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేలా చూడాలని సూచించారు.ట్రాఫిక్ సమస్యలను కూడా పరిష్కరించే విధంగా చర్యలు గైకొనవలేనని ఆదేశించారు రాత్రి సమయంలో కొండపైన, కొండక్రింద ఆలయ పరిసర ప్రాంతాల్లో పోలీసు వారు పాట్రోలింగ్ కచ్చితంగా నిర్వహించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యనిర్వహణాధికారి భక్తుల సేవే దేవస్థానం ప్రధాన లక్ష ్యమని పేర్కొంటూ, ఆలయానికి విచ్చేసే ప్రతి భక్తుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా, శాంతి, భక్తి, సౌకర్యాలతో స్వామివారి దర్శనం పొందే విధంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

*గరిడేపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కల్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఇనుప బీరువాను బహుకరించారు. 198485 10వ తరగతి పూర్వ విద్యార్థులు గురువారం 14 వేల రూపాయల విలువగల ఇనుప బీరువాను పాఠశాలకు అందజేశారు. వారం రోజుల క్రితం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో పాఠశాలకు ఉపయోగపడే సహాయాన్ని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా పాఠశాలకు అవసరమైన డబల్ డోర్ ఇనుప బీరువాను బహకరించినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విమర్శ వీరబాబు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కంబాలపల్లి వెంకటనారాయణ, ఎడవల్లి వెంకటరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తొగర్ వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ రవి, వెంకట్ రెడ్డి, జగన్, పుష్పలత, విజయ కుమారి, నాగయ్య, సైదిరెడ్డి, ఎల్లయ్య, జ్యోతి, విజయలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఓవర్ లోడ్ ప్యాసింజర్ ఆటోల పై కేసు నమోదు.

*కొండమల్లేపల్లి,13 నవంబర్, ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పత్తికూళ్ళకు వెళ్లే క్రమంలో పరిమితికి మించి ఆటోలలో పలు గ్రామాలకు వెళ్లడం జరుగుతుంది. దీనివల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో గురువారం ఉదయం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్సై అజ్మీరా రమేష్ వాహనాల తనిఖీలలో భాగంగా పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళుతున్న ఆరు ఆటోలపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ విషయంలో వాహనదారులు పోలీసులకు సహకరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలకు వ్యతిరేకంగా పాల్పడితే అటువంటి వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అజ్మీరా రమేష్ హెచ్చరించారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



*కొండమల్లేపల్లి ,13 నవంబర్, ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల కేంద్రానికి చెందిన వడ్త్యా శ్వేత నవీన్ దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వడ్త్యా శ్వేత నవీన్ దంపతులకు అయ్యప్ప స్వాములు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, భూతరాజు సత్తయ్య, బూడిద శ్రీనివాస్ యాదవ్, గుమ్మడవల్లి జనార్ధన్, బోడ అశోక్ యాదవ్,బత్తుల జంగయ్య, బత్తుల విజయ్, బోడ నగేష్, కుంభం రవి, రెడ్డి మల్ల శ్రీను, ఇమ్మడి రమేష్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి



*కొండమల్లేపల్లి,13 నవంబర్, ప్రభాతవార్త:*

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందిస్తూ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం జరగకుండా చూడాలని విద్యుత్ సి ఈ బాలస్వామి కింది స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో విద్యుత్ బకాయిల వసూలు, తదితర విద్యుత్ సమస్యలపై డివిజన్ పరిధిలోని 10 మండలాల విద్యుత్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇ బాలస్వామి మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లో పాటించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతి వినియోగదారుడు బిల్లు తీసుకున్న వెంటనే ప్రణాళిక ప్రకారం బిల్లుకు సంబంధించిన నగదును చెల్లించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం వహించరాదన్నారు. కింది స్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేసి వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్తును అందించాలని అన్నారు. ఈ సదస్సులో విద్యుత్ డి ఈ విద్యాసాగర్, ఏడీలు సైదులు, సాగర్ రెడ్డి, ఏ ఈ దేవోజి నాయక్, డివిజన్ పరిధిలోని 10 మండలాల విద్యుత్ ఏఈలు, జే ఈ లు, లైన్ ఇన్స్పెక్టర్లు, జే ఎల్ ఎం లు, ఏ ఎల్ ఎం లు, ఆర్టిజన్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# 20న హైదరాబాద్ నాంపల్లి కమిషనర్ కార్యాలయం ముందు మహాధర్నా

## కరపత్రం ఆవిష్కరించిన తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 13** నకిరేకల్ పట్టణంలో మూసి రోడ్డు లోని పద్మశాలి కాలనీలో హైదరాబాదులో 20 న జరుగు మహాధర్నా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది చేనేత కార్మికుల రుణమాఫీ చేయాలని ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా జియో టాగ్ ఉన్న అందరికీ అమలు చేయాలి తదితర సమస్యల పరిష్కారానికి నవంబర్ 20న హైదరాబాద్ నాంపల్లి కమిషనర్ కార్యాలయం ముందు జరుగు మహాధర్నా జయప్రదం చేయాలి తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత పరిశ్రమ, కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలను వీధి పాలు జేసింది. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల ఋణ మాఫీ ప్రకటించి ఏడాది దాటినా లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం 48 కోట్ల రూపాయల చేనేత కార్మికుల ఋణ మాఫీ నేటి వరకు అమలు చేయలేకపోయారు. చేనేత కార్మికులకు ఋణాలు ఇచ్చిన బ్యాంకులు రుణాలు తీసుకున్న వారి పైన ఒత్తిడి తెస్తూ వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీస్తున్నాయి. సహకారోద్యమం స్ఫూర్తి మంట కలిసే విధంగా 12 సంవత్సరాల నుండి చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా మరియు సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలు మాఫీ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణం. గతంలో లేని విధంగా షరతులు విధించి చేనేత పథకాల అమలులో అవినీతికి ఆస్కారం కల్పిస్తూ చేనేత కార్మికులకు అందని ద్రాక్షలా చేయడమేనన్నది సుస్పష్టం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికైన నాటి నుండి అనేక సందర్భాలలో అనేక పర్యాయాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ చేనేత కార్మిక సంఘం తరపున వినతి పత్రాలు అందజేసి చర్చలు జరిపినా, అనేక సమస్యలు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. చేనేత వస్త్ర పరిశ్రమ చేనేత కార్మికుల, చేనేత పారిశ్రామిక సహకార సంఘాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కాక తప్పటం లేదని అన్నారు. సంఘం విజ్ఞప్తి చేస్తున్నది. ముఖ్యమంత్రి హామీ మేరకు చేనేత కార్మికుల ఋణ మాఫీ తక్షణం అమలు చేయాలని, జియో టాగ్ ఉన్న చేనేత కార్మికులందరికి ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని, పెరిగిన ధరల కనుగుణంగా చేనేత కార్మికులకు వేతనాలను పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత పారిశ్రామిక సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ ఋణాలను మాఫీ చేయాలని. చేనేత పారిశ్రామిక సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ ఋణాలను పునరుద్ధరించాలని కోరారు. చేనేత కార్మికుల, సహకార సంఘాల వద్ద పేరుకు పోయిన వస్త్ర నిల్వలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి , చేనేత సహకార సంఘాలకు తక్షణం ఎన్నికలు నిర్వహించి, టెస్కోకు పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మరణించిన చేనేత కార్మికులకు నేతన్న భీమా నెలల కొద్ది తాత్సారం చేయకుండా తక్షణం అందజేయాలని కోరారు. చేనేత వస్త్రాల పైన, ముడి సరుకులైన నూలు, రంగులు, రసాయనాలపై మరియు చేనేత చీరలపై జీరో జి.యస్ టి చేయాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు.. చేనేత కార్మికులకు ఇంటి స్థలంతో పాటు హౌస్ కమ్ వర్క్ షెడ్ లను ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించాలి. చేనేత కార్మికులకు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వ రంగ సంస్థలకు ఏక రూప దుస్తులను చేనేత మగ్గాలపై నేసినవాటినే అందించాలి. చేనేత కార్మికులకు అయిదు లక్షల వరకు ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలి. అర్హులైన చేనేత కార్మికులకు వేస్తున్న జియో టాగ్ నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తూ అందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చేనేత వస్త్రాలకు డూప్లికేట్ ప్రింటింగ్ వస్త్రాలను అరికట్టాలి. గతంలో రేషన్ షాపుల ద్వారా జనతా వస్త్రాలు అందించినట్లుగా చేనేత వస్త్రాలైన చీర, ధోవతి, లుంగీ అందించాలి. చేనేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద రాయితీతో జీరో వడ్డీతో కొత్త ఋణాలు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. పవర్ లూమ్ కార్మికుల కు వర్క్ టు ఓనర్ పథకం వెంటనే పూర్తి చేసి పవర్ లూమ్ కార్మికులకు అందించాలని, ప్రభుత్వం ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలకు పవర్ లూమ్ కార్మికులకు అనుబంధ కార్మికులకు యారన్ సబ్సిడీ అందించాలని, పవర్ లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి శి.నీ., నిళీ। కల్పించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సిరిసిల్ల పవర్ లూమ్ కు సంబందించిన విద్యుత్ బకాయి బ్యాక్ బిల్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని హైదరాబాదులో నాంపల్లి కమిషనర్ జరుగుతున్న జరుగుతున్న మహా ధర్నాలో చేనేత పవర్లూమ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా చేనేత సహకార సంఘాల అధ్యక్షుడు మరియు నకిరేకల్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చిలుకూరి లక్ష్మీ నరసయ్య చేనేత సహకార సంఘం నకరేకల్ మాజీ అధ్యక్షుడు రావిరాల మల్లయ్య మార్ కొండయ్య జె ల్లా లక్ష్మీనారాయణ రాపోలు నగేష్ ఏలే లింగయ్య రాపోలు వెంకన్నరసు , రాపోలు లింగయ్య అన్నం వెంకటయ్య సూరయ్య జానకి రాములు పెండ్యం నగేష్ బాల్య శ్రీను తదితరులు ..

# నీ వాహనం వేగంగా వెళ్లొచ్చు.. కానీ నీ జీవితం ఆగిపోతుంది!

## రోడ్డు ప్రమాదాల నివారణకు వెలిమినేడులో హైవే పక్కన ఏర్పాటు చేసిన భారీ హోర్డింగ్ !! ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





**చిట్యాల రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :** నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి65పై ప్రమాదాలు జరగకుండా వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు నల్లగొండ జిల్లా పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. అతి వేగం ప్రమాదాలకు దారితీస్తుందని సందేశాన్ని అందించేలా నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన నీ వాహనం వేగంగా వెళ్లొచ్చు.. కానీ నీ జీవితం ఆగిపోతుంది అనే నినాదంతో ముద్రించిన ఫ్లెక్సీని, గతంలో ప్రమాదానికి గురై నుజ్జునుజ్జయిన కారును ప్రదర్శిస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన భారీ హోర్డింగ్ ను గురువారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 65వ నంబరు జాతీయ రహదారిపై ప్రతి నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయని, వాహనదారులు ఒక్క క్షణం నిరక్ష్యంగా ఉన్నా ప్రమాదాల్లో ప్రాణాలను కోల్పోతున్నారు. ఈనేపథ్యంలో ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఈ హోర్డింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. అతివేగం, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి నిరక్ష్యాల్ల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడిన అనేక కుటుంబాలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి హోర్డింగ్‌లు వాహనదారుల్లో జాగ్రత్త, చైతన్యం పెంచుతుందని, వాహనాల వేగ పరిమితిని పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు సూచికలను గమనిస్తూ, నియమాలను కచ్చితంగా పాటించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారును కూడా ప్రదర్శించామని, దానిని చూసినవారెవరికైనా వాహనం జాగ్రత్తగా నడపాలనే ఆలోచన కలుగుతుందనే ఈ ప్రదర్శన రూపొందించామని వెల్లడించారు. ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనదని, జాగ్రత్తగా వాహనాలు నడపడం ప్రతి డ్రైవర్ బాధ్యతగా భావించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు మాత్రమే కాదు ప్రజలందరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, నార్కట్‌పల్లి సీఐ కైగూరి నాగరాజు, చిట్యాల ఎస్ఐ రవికుమార్, పోలీసులు పాల్గొన్నారు.




# బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

**చిట్యాల రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం వటిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిర్మూలనకు వంద రోజుల ప్రచార యాత్రలో భాగంగా గురువారం నిర్వహించిన ఈకార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ శోభారాణి పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలపై విద్యార్థులు తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన స్త్రీ, 21 ఏళ్లు నిండిన పురుషుడు వివాహానికి అర్హుడన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినా, ప్రోత్సహించినా రెండేళ్ల వరకు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. యాదయ్య, ఆశాకార్యకర్త ధనమ్మ, ఉపాధ్యాయులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ఆఫీసర్స్ భవన నిర్మాణానికి భూమి పూజ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

ములుగు జిల్లాలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, టిఎన్జీవోస్ యూనియన్ భవనాల శంకుస్థాపన మంత్రి సీతక్క చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., టీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఉద్యోగుల సంక్షేమం కోసం మరి కొన్ని కార్యక్రమాలు చేపట్టి వారికి ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఏలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగం చేసుకునే విధంగా సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీవో టీఎన్జీవో భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయుటకు వసతులు సమకూరుస్తామనీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి వేస్తామని తెలియజేశారు. టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ భవన నిర్మాణానికి, గృహ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి సీతక్కని కోరడం జరిగింది. భవన నిర్మాణాలకు అనుమతించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ ఏ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జగన్మోహన్రావు, టీఎన్జీవో ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు సెక్రటరీ చైతన్య డిజిఓ యూనియన్ సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, సంఘ నాయకులు దీప, కోల రాజేష్ గౌడ్ ఆసనాల శ్రీనివాస్ రాజ్ కుమార్ కిరణ్ కుమార్ శిరీష, కొమురయ్య, రఫిక్, ప్రవీణ్, రాజు, ప్రకాష్ రెడ్డి యశ్వంత్ సంఘ నాయకులు అధికారులు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు స్కీంలను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించాలి

సి ఎస్ సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి
సహజ మరణానికి 5 లక్షల ఇవ్వాలి
రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్



**నల్గొండ టౌన్ నవంబర్ 13, ప్రభాతవార్త:** భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని, సహజ మరణానికి 5 లక్షలు ఇవ్వాలని, సిఎస్ సి హెల్త్ టెస్టులు ను రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె దేవేందర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి (సిఐటియు) చినపాక లక్ష్మీనారాయణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో అవుట రవీందర్ (సిఐటియు), దోటి వెంకన్న (ఎఐటి యుసి), బి నరసింహ (ఐఎఫ్ టీ యు)..అధ్యక్ష వర్గంగా ..రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ..కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా పాలన అందిస్తామని అధికారం లోకి వచ్చిన ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్విత, పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. సిఎస్ సి హెల్త్ కేర్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగువడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు .అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 500 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించి తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 13 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు ఆపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. అందులో భాగంగా జరిగే ఈనెల 25న కలెక్టరేట్ ధర్నా, డిసెంబర్ 5న చలో లేబర్ కమిషనర్ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నూనె రామస్వామి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఎండి సలీం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, బిఆర్టియు నాయకులు బోడ ఇస్తారి, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ జిల్లా నాయకులు గుండ నాగయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, ఎస్ సైదాచారి, కె ఎస్ రెడ్డి జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు, యూనియన్ నాయకులు గుండె రవి, రేవెల్లి యాదయ్య, నరేందర్, బీసీడబ్ల్యు నాయకులు సాగర్ల మల్లయ్య, నాగరాజు, సతీష్, మన్యం శంకర్ కత్తులరవి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.




## కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయండి

కట్టంగూర్, నవంబర్ 13, ప్రభాతవార్త,



కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట పట్టణంలో 2025 నవంబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహిస్తున్నా మని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి శ్రీనివాస్ కట్టంగూర్ మండలంలోని నారేగూడెంలో పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 28వ తేదీన భారీ ప్రదర్శన, గొప్ప బహిరంగ సభ ఉంటుంది, దీనికీ జిల్లా నలు మూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపునిస్తుందని కోరారు. రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సభ్యుడు ఆకుల శంకరయ్య, గ్రామ అధ్యక్షుడు ఆకుల నాగరాజు, గీత కార్మికులు అంతటి శ్రీను, ఆకుల ఎల్లయ్య, ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 19న కామ్రేడ్ సీపీ రెడ్డి పుస్తక ఆవిష్కరణ సభ

**కట్టంగూర్, నవంబర్ 13, ప్రభాతవార్త,**

భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట రూపశిల్పి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సందర్భంగా ఆయన రాసిన ముఖ్యమైన రచనలను పుస్తకం రూపంలో ముద్రించడం జరిగిందని సీపీఐ (యంయల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 19న పుస్తక ఆవిష్కరణ సభను హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అరువందల మందితో సభ, వేయి మందితో ప్రదర్శన ఉంటుందని, ఈసభ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అభి మానులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (యంయల్) న్యూడెమోక్రసీ నకిరేకల్ డివిజన్ నాయకులు, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కోశాధికారి గజ్జి రవి పిలుపునిచ్చారు. కట్టంగూర్ మండల పరిధిలోని ఈదులూరులో కామ్రేడ్ బూరుగు అంజన్న విజ్ఞాన కేంద్రం వద్ద సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గజ్జి రవి, బూరుగు సత్యనారాయణలు మాట్లాడుతూ భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి కోసం, అణగారిన వర్గాల కోసం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విప్లవోద్యమంలో అడుగుపెట్టి ఉన్నత చదువును, ఉన్నత కుటుంబాన్ని, ఉన్నత పదవులను



వదిలిపెట్టి ఈ విప్లవోద్యమంలో పనిచేశాడన్నారు. ఎక్కడో కర్నూల్ లో జన్మించి పద్దెనిమిది రాష్ట్రాలలో విప్లవోద్యమాన్ని విస్తరింప చేశాడని కొనియాడారు. వేలాదిమంది పేదలకు భూమిని పంచిపెట్టాడని, తను నిర్మించిన ప్రతి ఘటన పోరాట లైను ముందుకు తీసుకెళ్లా దన్నారు. 1952లో నందికొట్కూర్ శాసనసభ నియోజక వర్గానికి పోటీ చేసి గెలిచి పార్టీ పిలుపు మేరకు రాజీనామా చేసి ప్రతిఘటన ఉద్యమంలో ప్రయాణం కొనసాగించాడన్నారు. తను ఏజెన్సీ జీవితంలో తుపాకీ చేత పట్టుకొని పేద ప్రజలకు అండగా నిలబడుతూ ఎన్నో రచనలు ఉపన్యాసాలు చేశాడని, నవంబర్ 19న ఆయన 41 వర్ధంతి సందర్భంగా ప్రతిఘటన పోరాటంలో పనిచేస్తూ చేసిన రచనలు ముఖ్యమైనవి పుస్తక రూపంలో తీసుకురావాలని న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ భావించిందని, అందులో భాగంగానే ఈ పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగు తుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ పుస్తకావిష్కరణ సభ కు ముఖ్య వ్యక్తులుగా కేంద్ర రాష్ట్ర కమిటీ నాయకులు వీకే పటోలే, వేములపల్లి వెంకట రామయ్య, సాదినేని వెంకటేశ్వర్ల రావు, పి.ప్రసాద్, జేవి చలపతి రావు, బి.ప్రదీప్, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఆవునూరి మధు, టి శ్రీనివాస్, టి సుధాకర్, సంధ్య, గోవర్ధన్, ఝాన్సీలు పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బూరుగు సత్యనారా యణ, గంగన బోయిన వీరాంజనే యులు, గోదల పురుషోత్తం రెడ్డి, యాదగిరిరెడ్డి, గజ్జి మల్లయ్య, పెద్దపాటి అంజయ్య, గద్దపాటి అంజయ్య, గద్దపాటి పెద్ద అంజయ్య, నాగుల పాటి బిక్షం, దండంపల్లి ఎంగయ్య, దండంపల్లి అంజయ్య, గద్దపాటి యాదగిరి, పాల్గొన్నారు.

## నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ఒక కోటి 10. లక్షల వ్యయంతో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్.



**ప్రభాతవార్త, నవంబర్ 13 నకిరేకల్** మున్సిపాలిటీ పరిధిలోని 04,13,14 వార్డులో 1 కోటి 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి రోడ్లు !! డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం..ఈ సందర్భంగా మాట్లాడుతూ :నేడు నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 04,13,14 వార్డులో 1 కోటి 10 లక్షలతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీల, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం..మరో 15 కోట్ల కోసం ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపాం..పట్టణంలో త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం...ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుంది ఈ ప్రభుత్వం.ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలి..గత పాలకులను భరించలేక ఇంటికి పంపారు...రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి అండాలి ఉండాలి..ప్రతి వార్డులో ఇండ్లు లేని పేద వారికి ముందుగా ఇండ్లను కేటాయిస్తాం.తీఆర్ఎస్, బీజేపీ లు ఒప్పందం చేసు కొని జూబ్లీహిల్స్ లో ప్రచారం చేశారు..ఐనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ .పూజర్ల .శంభయ్య చామల శ్రీనివాస్ .నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్. గద్దం .స్వామి. బానోతు. వెంకన్న .భిక్షం రెడ్డి ఘర్షకోటి సైదులు. పోతుల రవీందర్. రాచకొండ సునీల్ గౌడ్ .వీరు.సత్తిరెడ్డి .సిగ శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు

## మంగళపల్లిలో మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 13**

మంగళపల్లి శ్రీ ఆంజనేయ సహిత భవానీ రామాలింగేశ్వర దేవాలయం. లోశివ మండల మహాపడిపూజ కార్యక్రమంలో బాగంగా మొదటి రోజు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అనంతరం నకిరేకల్ మాజీ యంపీపి బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు దంపతులు.. ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్వాములు, భక్తులు,స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామస్తులు శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వాల అసమర్థ విధానాలతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

*రామన్నపేట, నవంబర్ 13 ప్రభాతవార్త*

అసమర్థ విధానాలతో గ్రామీణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వాటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం క్షేత్రస్థాయి పరిశీలన చేసి పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. సిపిఎం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా గురువారం మండలంలోని కొమ్మాయిగూడెం, మునిపంపుల, దుబ్బాక,బొగారం గ్రామాల్లో వేరువేరుగా ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించి ప్రజలను నేరుగా కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ గ్రామీణ కుటుంబ సర్వేను వారు ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాల్లో అత్యధికంగా వ్యవసాయ ఆధారిత రైతు,కూలీ కుటుంబాలు ఉన్నాయని, అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు చివరికి ఎలాంటి లాభం లేక అప్పుల పాలవుతూ అనేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. సాంకేతికత, నూతన యంత్రాలు వాడినా పెట్టుబడి పోను చేతికి చిల్లర కూడా మిగడం లేదని వాపోతున్నారని, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి కనీసం ఇల్లు గడవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. చేసే కూలీ పనికి వచ్చిన డబ్బులతో సంసారం గడవక ప్రైవేటు ఫైనాన్స్ లు తీసుకొస్తే వారు వేధింపులకు గురి చేస్తున్నారని వాపోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక నాణ్యమైన విద్య అంధక పోటీ ప్రపంచంలో ప్రైవేటు బడుల్లో చేర్పిస్తూ ఫీజులు కట్టలేక పోతున్నారని, వచ్చే ఆదాయం పూర్తిగా చదువులకు దీర్ఘకాలిక రోగాలకు ఖర్చవుతుందని, గత ఐదు సంవత్సరాల నుండి నూతనంగా పెన్షన్లు రాక అనేకమంది వేచి చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు తాత్కాలిక ఉచిత పథకాలు, ప్రలోభాలకు గురి చేస్తూ



ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలమెల్ల తీస్తున్నాయి తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం చొరవ చూపడం లేదని అన్నారు. నేరుగా ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకుంటే ఈ సమస్య స్పష్టం అవుతుందని అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసి సమస్యలు పరిష్కరించాలని, వచ్చిన సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనంతరం పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు, సమస్యలను రూపుమాపడం కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,జంపాల అండాలు, కందుల హనుమతు,మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, భావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్ శాఖా కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్, శానగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,కూనూరు మల్లేశం, నాయకులు తొలుపులూరి చంద్రశేఖర్, గుండాల నరేష్, ఎర్ర కాటమయ్య, బూడిద బిక్షం, కుక్కడపు స్వామి, శానాగొండ రామచంద్రం,గట్టు గోపయ్య,గుండాల అనిల్ కుమార్, గాదె రాజకుమార్, అంతటి సత్తయ్య, కూనూరు జంగయ్య,గుణగంటి మల్లేశం, తుర్కపల్లి నరేష్, బాణాల నవీన్ రెడ్డి,జల్లెల మల్లేశం,సాయి,సందీప్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరికోతలకై చైన్ మిషన్లు తెప్పించాలి

*గుండాల, నవంబర్ 13ప్రభాతవార్త*



మండలంలో వరికోతలు సకాలంలో పూర్తి కావడానికి ప్రభుత్వం చైన్ మిషన్లు సమకూర్చాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ, గత నెల రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో వరిచేన్లు నేలకొరిగాయని తెలిపారు.పొలాల్లో నీరు నిలిచిపోవడంతో టైర్మిషన్లుపనిచేయలేకపోతున్నాయని, చైన్ మిషన్ల కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని లాభదాయకంగా మలచుకొని మిషన్ యజమానులు, ఏజెంట్లు కలసి రేట్లను భారీగా పెంచారని, రైతులు ఆర్థికంగా కష్టాల్లోకి నెట్టబడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులను దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ, వ్యవసాయ శాఖలు చొరవ తీసుకుని చైన్ మిషన్ యజమానులతో చర్చలు జరిపి సరసమైన ధరలకు మిషన్లు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ధర్నాకు ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి మద్దతు ప్రకటించి మాట్లాడుతూ, రైతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుండు వెంకటనర్సు, మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, యండి ఖలీల్, సిపిఐ నాయకులు పడకంటి సత్యనారాయణ ఛారి, తూనం సైదులు, టీఆర్ఎస్ నాయకులు మొగులాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ధర్మ పోరాట దీ 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి

*భువనగిరి రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద,జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రం బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేదాక బీసీల ఉద్యమం ఉదృతం చేస్తామని అన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిపక్షాలను ఢిల్లీకి తీసుకెళ్లి వేలాది బీసీలతో కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు పోరాటాలు చేస్తా అన్నారు.ఈ కార్యక్రమమలో,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గొట్టిపాముల



బాబురావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ, మాజీ ఎంపీపీ అధికం లక్ష్మీ మ్రనారాయణ గౌడ్, బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్, కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి వెంకటేష్ గౌడ్, హరినాథ్ ,మల్లేష్ కుకుదువు కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి,జూకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దు

పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం.

*సూర్యాపేట టౌన్, నవంబర్, 13, ప్రభాతవార్త:*

ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దు అని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో కళాబృందం చేత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రోజురోజుకు పట్టణంలో పెరుగుతున్న రద్దీకనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకున్నామని ప్రమాదాలు సంభవించకుండా ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నామని తెలిపారు. ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అజాగ్రత్తగా నిరక్ష ్యంగా వాహనాలు నడపడం వల్ల చాలామంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దని ప్రమాదాల బారిన పడవద్దు అని కోరారు ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు కళాకారులు పాల్గొన్నారు...






# క్లినికల్ ట్రయల్స్‌పెంపొందించుకోవాలి.

ఎయిమ్స్ బిబినగర్‌లో మూడు రోజుల

క్లినికల్ ట్రయల్స్ వర్క్ షాప్ ప్రారంభం

*.బీబీనగర్, నవంబర్ 13 ప్రభాతవార్త :*



యువ పరిశోధకులు క్లినికల్ ట్రయల్స్ రూపకల్పన, ప్రోటోకాల్ అభివృద్ధి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్ లో తెలంగాణ రాష్ట్రంలోని వైద్య పరిశోధనా యూనిట్ల సామర్థ్యాన్ని పెంచే లక్ష ్యంతో, ఎయిమ్స్ లో ఐసిఎంఆర్ ఐన్‌టెంట్ క్లినికల్ ట్రయల్ ప్రోటోకాల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సమర్థవంతమైన ట్రయల్స్ రూపకల్పనే లక్ష ్యమని తెలంగాణలోని వైద్య అధ్యాపకులు, క్లినికన్లు, యువ పరిశోధకులలో క్లినికల్ ట్రయల్స్ రూపకల్పన ప్రోటోకాల్ అభివృద్ధి నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. మూడు రోజుల శిక్షణలో పరిశోధకులు క్లినికల్ ట్రయల్స్ ను నిర్వహించే పూర్తి ప్రక్రియపై శిక్షణ పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, డీన్ రీసెర్చ్!! డాక్టర్ సంగీత సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణను వేగంగా చేపట్టాలి

.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడి

*బీబీనగర్, నవంబర్ 13 ప్రభాతవార్త :*



కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం సేకరణను వేగంగా చేపట్టాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాఘవాపురం, చిన్నరావులపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బందుతు తలెత్తకుండా అధికారులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోలి పింగళ్‌రెడ్డి, పొటోళ్ళ శ్యామ్‌గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణగౌడ్, అంబెపు బాల్‌రాజు, పంజాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాగాంధీ, గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

*అడ్డగూడూరు,నవంబర్ 13 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కంచనపల్లి కస్తూర్బాగాంధీ, మంగమ్మగూడెంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని మౌలిక సౌకర్యాలపైఎస్‌వోను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి చదువుల్లో రాణించాలని సూచించారు. అనంతరం మంగమ్మగూడెంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి త్వరితగతన ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. అవసరమైన లబ్ధిదారులకు మహిళ స్వయం సహాయక సంఘాల నుండి రుణం అందించాలని ఏపీఎంను ఆదేశించారు. ఎంపీడీవో శంకరయ్య, ఎంపీవో ప్రేమలత, గురుకుల ప్రిన్సిపల్ ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఎస్‌వో పద్మ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకర్ కు లక్ష రూపాయల ప్రోత్సాహం

నవంబర్ 13. ప్రభాతవార్త:.

ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులు విద్యార్థి దశలోనే విద్యాభ్యాసంతో పాటు పలు క్రీడాంశాలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం అందజేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ లో భాగంగా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో నిర్వహిస్తున్న బీసీ గురుకుల బాలికల జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం శ్రీనివాస్ నగర్ లో దామరచర్ల బీసీ గురుకుల బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి స్పోర్ట్స్ నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థుల్లో దాగివున్న క్రీడాంశాలలో క్రీడ నైపుణ్యాలను వెలికి తీసేందుకు దోహదపడే క్రీడల్లో విద్యార్థులు శారీర దారుఢ్యం తోపాటు, స్నేహ సంబంధాలు పెంపొందించుకునే క్రీడలు దోహద పడతాయన్నారు. తెలంగాణలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ విద్య ప్రోత్సహించేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటే మిర్యాలగూడ నియోజకవర్గానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి పాఠశాల అవస్థల



గురించి అడిగి తెలుసుకున్నారు. పాలు క్రీడల్లో విజేతలైన అండర్ అండర్ 14 అండర్ 19 విజేతలకు ప్రాంతీయ సమన్వయకర్త ఈ. స్వప్నతో కలిసి కబడ్డీ అండర్ 19 దేవరకొండ, వాలీబాల్ అండర్ 19 అప్పాజీపేట, ఖోఖో అండర్ 14 న్యూ నల్గొండ, కబడ్డీ అండర్ 14 మునుగోడు, ఓవరాల్ ఛాంపియన్షిప్ అం డర్ 19 అప్పాజీపేట, ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్ 14 మునుగోడు జట్లు ప్రథమ స్థానంలో నిలువగా వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సంధ్య,ఎంఈఓ బాలునాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ కే. ఉమాదేవి, అవంతిపురం,తుమ్మడం ప్రిన్సిపాల్స్ నవీన్ కుమార్, లలిత, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ౹, ఉపాధ్యాయులు రజిత, సునీత, పీడీలు శ్రీనివాసరావు, భాస్కర్, పీఈటీ లు ప్రియదర్శిని, అరుణ తదితరులున్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం

ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 13 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ని కోరారు. గురువారం తుంగపాడు వైపు వెళ్తున్న ఎమ్మెల్యే ఆటోలో గుంపులుగా వెళ్తున్న విద్యార్థులను గుర్తించి విద్యార్థుల అవసరాలు అడిగి తెలుసుకున్నారు. నిత్యం వందకు పైగా విద్యార్థులు పట్టణం నుంచి మోడల్ స్కూల్ కి ఆటోలలో రాక పోకలు సాగిస్తుంటామని పేర్కొనగా, స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థుల సౌకర్యార్థం ప్రతి రోజు ఉదయం 8.30 గంటలకు మిర్యాలగూడ బస్టాండ్ నుంచి మోడల్ స్కూల్ వరకు బస్సు నడిపేలా ఆదేశాలు ఇచ్చారు. అనంతరం మోడల్ స్కూల్ కి వెళ్లిన ఎమ్మెల్యే పాఠశాల లో సమస్యలను తన దృష్టి కి



తేస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎమ్మెల్యే చొరవ పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రంజిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## గంజాయి సరఫరా దారు సహా ముగ్గురు అరెస్ట్

..1.6కిలోల గంజాయి స్వాధీనం డీఎస్పీ రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, నవంబర్ 13 ప్రభాతవార్త

కిలో ఆరువందల గ్రాముల గంజాయి కలిగి ఉన్న గంజాయి సరఫరా దారు సహా గంజాయి సేవిస్తున్న ముగ్గురిని త్రిపురారం పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.... అడవి దేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పిల్లి మణికంఠ, మాడ్గులపల్లి మండలం పెద్దదేవుల పల్లి కి చెందిన దండు వినోద్, బండి కోటేష్ లు ముగ్గురూ స్నేహితులు. ఇటీవల వీరు గంజాయి మత్తుకు అలవాటు పడి ఏపీ లోని మాచర్ల కి చెందిన కొమ్మెర శివ నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నారు. గురువారం శివ గంజాయి తెచ్చినట్లు అందిన సమాచారం మేరకు త్రిపురారం ఎస్సై నరేష్ తన సిబ్బంది తో కలసి గంగమ్మ గుడి వద్ద ఉన్న నలుగురిని అదుపులో కి తీసుకుని తనిఖీ చేయగా




ప్లాస్టిక్ కవర్లో 1కిలో 600 గ్రాముల ఎండు గంజాయి లభించిందన్నారు. వారి వద్ద నుంచి గంజాయితో పాటు మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్, రూ.1100 నగదు స్వాధీనం చేసుకుని కోర్టుకి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. మరో గంజాయి సరఫరాదారు చల్లా అంజి పరారీలో ఉన్నట్లు తెలిపారు. డీ ఎస్పీ కేసు చేదించడం లో ప్రతిభ కనపరిచిన హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై నరేష్, హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, కానిస్టేబుల్స్ శ్రీను, చంద్ర శేఖర్, నాగేశ్వర రావు, శ్రీనివాస్, కవితలను అభినందించారు.

## మోతె ఎంపీవో గా కృష్ణవంశీ బాధ్యతలు స్వీకరణ

మోతె, నవంబర్ 13 ప్రభాత వార్త..



.మోతె మండల నూతన పంచాయతీ అధికారి (ఎంపీవో)గా కృష్ణవంశీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కృష్ణవంశీ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## ప్రయాణ సమయంలో కూలీలు జాగ్రత్తగా ఉండాలి

ఎస్ఐ అజయ్ కుమార్

మోతె, నవంబర్ 13 ప్రభాత వార్త

..జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఒక్క ప్రాణం కూడా పోవద్దన్న లక్ష్యంతో జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై అవగాహన



కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామం లో ఎస్ఐ అజయ్ కూలీలు, ప్రయాణికులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కుటుంబ పెద్దలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే కుటుంబం రోడ్డునపడుతుందని చైతన్యపరిచారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దని, వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలు ట్రాక్టర్లు, బొలెరోలు వంటి గూడ్స్ వాహనాల్లో ప్రయాణించరాదని సూచించారు. వాహనాలను నెమ్మదిగా నడిపి సురక్షితంగా గమ్యం చేరాలని ఎస్ఐ అజయ్ తెలిపారు.




## బీసీ రిజర్వేషన్లకు కేంద్రం అడ్డు ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 13 ప్రభాతవార్త



తెలంగాణలో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42శాతం రిజర్వేషన్లను కేంద్రం అడ్డుకుంటోందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. రిజర్వేషన్ సాధన కోసం మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్మ పోరాట దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన నిర్వహించి స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ఇచ్చినట్లు తెలిపారు. రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ఆమోదించకుండా బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, నాయకులు జాజుల లింగం గౌడ్, బంటు వెంకటేశ్వర్లు, చిలుకూరు బాలు, దుర్గయ్య, పోల గాని వెంకన్న గౌడ్, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాళోజి ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలి

మిర్యాలగూడ, నవంబర్ 13 ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం, తెలుగు భాషా బలోపేతం కోసం కాళోజీ నారాయణరావు చేసిన కృషి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సామాజిక వేత్త డాక్టర్ రాజు, మరో గ్రంథాలయం ఉద్యమ కర్త కస్తూరి ప్రభాకర్, బంజారా ఉద్యోగుల



సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చెగొండి మురళి యాదవ్ లు అన్నారు. గురువారం కాళోజీ నారాయణరావ్ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలోని మేరెడ్డి రాంచంద్రారెడ్డి గ్రంథాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలేసి మాట్లాడారు. ఆంధ్రుల పాలనలో తెలంగాణకు జరుగుతున్న నష్టాలను పాటల రూపంలో రాసి ప్రజలను చైతన్యపరిచారు. తెలుగు భాషా పరిరక్షణ కోసం అనేక గ్రంథాలను రాసి అవగాహన కల్పించారు. ఆయన ఆశయం సాధన కోసం యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల సుధాకర్,లవన్, క్రాంతి, వెంకటేష్, నాగార్జున, అఖిల్, రాంబాబు, సూర్య, నాగరాజు, పవన్, మధు, విజయలక్ష్మి ౹, మమత, గాయత్రి, చందన, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్ పి రెండవ దశ కాలువకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడం హర్షనీయం

నూతనకల్.. నవంబర్ 13 ప్రభాతవార్త..

. శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాకతీయ ప్రధాన కాలువకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి స్టేజి టు కెనాల్ గా నామకరణం చేయడం సంతోషదాయకమైన విషయమని సూర్యాపేట జిల్లా డి సి సి వైస్ ప్రెసిడెంట్ యాస జనతా రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి సూర్యాపేట నియోజ కవర్గాలకు తాగు సాగు నీరు అందించిన ఘనత దివంగత నేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కే దక్కుతుందని దామోదర్ రెడ్డి జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప నాయకుడని ఎస్సార్ ఎస్పీ స్టేజ్ 2 నామకరణానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూర్యాపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలిపారు.

# ప్రమాదకరంగా కల్మలచెరువు రోడ్డు నిర్మాణం

## నిర్మాణంలో అధికారుల నిరక్ష్యం అధికారుల తీరుపై మంత్రి ఉత్తమ్‌కు ఫిర్యాదు

*గరిడేపల్లి, నవంబర్13, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన గరిడేపల్లి నుంచి కల్మలచెరువు మీదుగా అలింగాపూర్ వరకు నిర్మించిన రోడ్డు అధికారుల నిరక్ష్యాన్లికి గురవుతుందని గరిడేపల్లి మాజీ సర్పంచ్ బండ పుల్లారెడ్డి, బండ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. గురువారం గరిడేపల్లి లో వారు విలేకరులతో మాట్లాడుతూ 30 కోట్ల నిధులతో నిర్మించిన గరిడేపల్లి అలింగాపూర్ రోడ్డు నిర్మాణం ప్రారంభంలోనే అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో ప్రారంభమైన ఈ రోడ్డు మొదట్లోనే ఎడమవైపు కల్వర్టు విస్తరణ విషయంలో, బెల్ మోత్ నిర్మాణ విషయంలో అవకతవకలు, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. బుధవారం రోడ్డు ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ విషయంపై పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మంత్రికి ఫిర్యాదు చేసిన సమయంలో సంబంధిత అధికారి అక్కడ లేకుండా వెళ్లిపోయారని వారు ఆరోపించారు. ఈ విషయంపై నేరుగా మంత్రిని కలిసి జరిగిన అవకతవకలపై వివరిస్తామని తెలిపారు. రోడ్డు ప్రారంభంలో బెల్ మోత్



నిర్మాణం పూర్తి కాకముందే మంత్రిచే రోడ్డును ప్రారంభింపజేశారని వారు తెలిపారు. మంత్రి అభివృద్ధి విషయంలో రాజీ లేకుండా ఈ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి 30 కోట్లు మంజూరు చేయించారని, అధికారులు మాత్రం లాలూచీపడి రోడ్డు ఎడమవైపు విస్తరణలో అవకతవకలకు అవకాశం కల్పించాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎడమవైపు విస్తరణలో అవకతవకలు, అక్రమాలు చోటు చేసుకోవడంతో ఇప్పుడు ఈ రోడ్డు ప్రమాద కరంగా మారిందన్నారు. ఏదైనా పెద్ద వాహనం వచ్చినా, ఇతర వాహనాలు వచ్చిన కల్మలచెరువు రోడ్డు వైపుకు మళ్లీన సమయంలో ప్రమాదకరంగా పరిస్థితి ఉంటుందని వారు విలేకరులకు ఫోటోలతో సహా చూపించారు. ఈ విషయం సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు తెలిసినప్పటికీ నిరక్ష ్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని అన్నారు. బెల్ మోత్



విషయంలో, ఎడమవైపు విస్తరణలో అవకతవకలు అక్రమాలు చోటు చేసుకుంటున్న విషయాన్ని సాక్ష ్యంతో సహా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు చూపించి ప్రశ్నించడంతో, తమపై కేసు నమోదు చేయించారని వారు తెలిపారు. దీనిపై అనేకసార్లు ఆధారాలతో సహా చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో మంత్రి ఉత్తమ్ దృష్టికి ఈ రోడ్డు విషయాన్ని తీసుకువెళ్లినట్టు తెలిపారు. ఈ విషయంపై మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ కు ఈ రోడ్డు విషయంపై వివరాలు తెలుసుకోవాలని మంత్రి ఆదేశించినప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఒత్తిడిలకు లొంగకుండా రోడ్డుకు ఇరువైపులా ఒకే విధంగా నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే ఈ రోడ్డు నిర్మాణంపై న్యాయపోరాటం చేస్తామని వారు

## హుజూర్ నగర్ వార్త

## పెంచికల్ దిన్న చెరువులో చేపల పంపిణీ



*నేరేడుచర్ల నవంబర్ 13 ప్రభాతవార్త*

ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చెరువులలో ఉచిత చేప పిల్లల పంపిణీ లో భాగంగా చేయండి నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె చెరువు లో గురువారం జిల్లా మత్స్య శాఖ అధికారి నాగులు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి లు నాణ్యమైన ఉచిత చేప పిల్లలను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ సిబ్బంది రోజా , సుమలత , సతీష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పొలిశెట్టి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కెమెరా మెన్ ఆర్ కె గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుగు నాగరాజు సిద్దపంగ సైదులు పెండెం హరిబాబు సిపిఎం నాయకులు మర్రి నాగేశ్వరరావు అల్వాల శ్రీధర్ సొసైటీ సభ్యులు సిరికొండ నాగయ్య యామగాని లచ్చయ్య సిరికొండ మట్టయ్య ఇంజమూరి వెంకటయ్య యామగాని రాంబాబు గుడుగుంట్ల లింగయ్య రాచూరి నాగేశ్వరరావు కుక్కడపు రామారావుకుక్కఢపు ఉషీ యామగాని నరేష్ చిలకరాజు శ్రీను జాను షేక్ మల్సూర్ యామగాని శ్రీను వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## సిఐటియు మండల కన్వీనర్ గా నీలా రామ్మూర్తి

*నేరేడుచర్ల నవంబర్ 13 ప్రభాతవార్త*



సిఐటియు మండల కన్వీనర్ గా నీల రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూనా ఎన్నికకు సహకరించిన కార్మికులకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు,కార్మికుల నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిలబెట్టుకొని కార్మికుల ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కొరకు సిఐటియు సంఘం ఆధ్వర్యంలో పోరాడుతానని కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


*నేరేడుచర్ల(పాలకవీడు) నవంబర్ 13 ప్రభాతవా*

క్తంకర్ లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఎదురుగా మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో మోటార్ సైకిల్ పై ఉన్న ఏర్పుల లింగయ్య (45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పాలకవీడు మండలంలోని శూన్య పహాడ్ గ్రామ శివారులో గురువారం మధ్యాహ్నం జరిగింది, పాలకవీడు ఎస్ ఐ ఆర్.కోటేష్ వివరాల ప్రకారం మండలంలోని మహంకాళి గూడెం గ్రామానికి చెందిన ఏర్పుల లింగయ్య దామరచర్ల



వెళ్లి తన మోటార్ సైకిల్ ను మరమ్మత్తు చేయించుకుని తిరిగి మహంకాళి గూడెం వెళ్తుండగా శూన్య పహాడ్ గ్రామ శివారులోనీ ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ కి వెళ్లే రోడ్డు సమీపంలో గరిడేపల్లి మండలంలోని అప్పన్న పేట శివారులో గల రాజ్యలక్ష్మి ్మ రోబో సాండ్ క్రషర్ మిల్లుకు సంబంధించిన లారీ కంకర్ లోడుతో అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆ మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న లింగయ్య అనే వ్యక్తికి తలపై బలంగా తగలడంతో తల పగిలిపోవడంతో పాటు కాలు విరిగిపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య రాణి కూతురు మల్లేశ్వరి కుమారుడు సాయి ఉన్నారు.మృతుని భార్య రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి

## సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు విద్యార్థి యువత కృషి చేయాలి



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 13, ప్రభాతవా*

ప్రభాతవార్తకుట్రలు, హింస, దౌర్జన్యం, నేరాలుఘోరాలు లేని ప్రజాస్వామ్య బద్ధమైన, శాంతి యుత, స్వేచ్ఛపూరిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు యువ త కృషి చేయాలని హుజూర్ నగర్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా పేర్కొన్నా రు. గురువారం హుజూర్ నగర్ పట్టణం లోని ఎం డి ఆర్ హై స్కూల్ లో జరిగిన న్యాయ విజ్ఞా న సదస్సులో ఆమె ముఖ్య అతి థిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బాల బాలికల రక్షణ తో పాటు హక్కుల కొరకు ఎన్నో చట్టాలు అమలులో ఉన్నాయని బాల బాలికల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు అన్నారు బాల్య వివాహాలు జరిపిన ప్రోత్స హించినా, మైనర్ బాలల పై ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడినా చట్ట ప్రకారం కఠిన మైన శిక్షలు ఉంటాయని అమె తెలిపారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, ఫోక్సో చట్టం, బాల బాలికల వెట్టి చాకిరి నిర్మూలన చట్టం, మైనర్ల జీవనం కొరకు పోషణ భృతి లాంటి అనేక చట్టాలు ప్రస్తుతం అమల్లో ఉన్నాయని వాటిని ఉల్లంఘిం చిన న్యాయ స్థానాల ద్వారా శిక్షలు అనుభవించక తప్పదని ఆమె పేర్కొన్నారు. మైనర్లను ఎవరైనా ఎటువంటి ఇబ్బందులకు గురిచేసినా లేదా ఆ మేరకు ప్రయత్నించినా ఏ మాత్రం సంకోచించకుండా గురువులు, తల్లిదండ్రులకు గాని లేదా పోలీస్ శాఖకు లేదా మండల న్యాయ సేవా సంస్థ ప్రతినిధులకు గాని వెంటనే తెలియపర చాలన్నారు. అలాగే పౌరులందరూ మైనర్ల పట్ల ఎలాంటి వివక్ష చూపించకుండా వారి అభ్యున్నతికి సహకరిం చాలన్నారు. విద్యార్థిని విద్యా ర్థులు తమ లక్ష్యాలను నిర్దేశిం చుకుని ఆ లక్ష్యాల సాధన కొరకు అహర్నిశలు పట్టుదలతో కష్టపడి కృషిచేసి తగిన ఫలితా న్ని పొంది సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆమె విద్యార్థిని విద్యా ర్థులకు సూచించారు. చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో న్యాయ వాదులు కాల్వ శ్రీనివా ్ద సరావు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, భూక్య నాగేశ్వ రరావు, షేక్ సైదా హుస్సేన్ లు వివిధ చట్టాలపై విద్యా ర్థిని విద్యార్థులకు అవగాహన కలిగించారు.ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి, న్యాయ శాఖ, న్యాయ సేవ అధికార సంస్థ, పోలీస్, పారా లీగల్ వాలంటీర్లు తదితర శాఖ ల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా పంచామృత అభిషేకములు, అర్చనలు



*మేళ్ళచెర్వు నవంబర్ 13 ప్రభాత వా*

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, + దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో గురువారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా పంచామృత అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్థనల గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజనలు, ఆకాశదీపోత్సవములు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదే శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు

*నేరేడుచర్ల నవంబర్ 13 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండల పంచాయతీ అధికారిగా ఇరుగంటి నాగరాజు నియమితులు కాగా గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు, గ్రూప్2 లో మండల పంచాయతీ అధికారిగా ఎంపిక కాగా ఆయనను సూర్యాపేట జిల్లా కు కేటాయించగా నేరేడుచర్ల మండల పంచాయతీ అధికారిగా నియమితులు కాగా నేడు పదవి బాధ్యతలు చేపట్టారు

# గుట్టలో ప్రోటోకాల్ దర్శనాలు మరింత కట్టడి

**ఏజెంట్లు , సిఫారసు ప్రోటోకాల్ దర్శనాలకు తావులేదు..**
**కొండ దిగువన దేవస్థానం పరిధిలో ప్రైవేటు ఫ్లెక్సీలు నిషేధం..**
**దేవాలయ పరిధి షాపుల వద్ద ధరల బోర్డులు..**
**దేవస్థానం ఈవో ఎస్.వెంకట్రావు**



*యాదగిరిగుట్ట, నవంబర్ 13, ప్రభాతవార్త:* శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో ప్రోటోకాల్ దర్శనాలపై దేవస్థానం ఈవో ఎస్ వెంకట్రావు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేవస్థానం షాపుల వద్ద ఏర్పాటు చేయాలని, పారదర్శకంగా టెండర్లు , లీజులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గురువారం దేవస్థానం లోని అన్ని విభాగాల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. భక్తులు దేవాలయానికి విచ్చేసే సందర్భంలో వారికి మరింత సౌకర్యాలు కల్పించుటకు, కార్తీకమాసం ముగింపు వారాంతానికి సంబంధించిన ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీచేశారు.ప్రోటోకాల్ వ్యవహారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవో వెంకట్రావు అధికారులను ఆదేశించారు. రానున్న మూడు రోజులపాటు ఏజెంట్లు, రిఫరెన్స్ ప్రోటోకాల్లు పూర్తిగా నిషేధించారు. కేవలం అర్హత కలిగిన ప్రోటోకాల్ వ్యక్తులు నేరుగా వచ్చిన వి. ఐ. పి. లకు మాత్రమే, ముందుగా లేఖలతో అర్హత కలిగిన వారు వచ్చినవారికి మాత్రమే ప్రోటోకాల్ దర్శనం అనుమతించాలని నిర్ణయించారు. లేఖ లేకుండా ప్రోటోకాల్ దర్శనం ఏ విధంగానూ అనుమతించరాదు. ఈ ఆదేశాలను ఏ విధమైన మినహాయింపు లేకుండా కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు.అలాగే శనివారం, ఆదివారం, సోమవారం రోజులలో భక్తుల రద్దీ అధికంగా ఉండనున్నందున సమగ్ర క్రౌడ్ మేనేజ్‌మెంట్ చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరము సేవా సంఘాల వాలంటీర్ల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.ప్రధాన ఆలయంలో జరుగుతున్న సంప్రోక్షణ కార్యక్రమంపై భక్తులు సంతోషం వ్యక్తం చేయడం వల్ల, ఇంకా ఇద్దరు అర్చకులను నియమించి కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. అదేవిధంగా శివాలయంలో ప్రతి సోమవారం జరుగుతున్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎటువంటి మినహాయింపు లేకుండా కొనసాగాలని ఆదేశించారు.దేవాలయం పరిసరాల్లో ప్రైవేటు ప్రకటనలు నిషేధం .దేవాలయ పరిసర ప్రాంతాల్లో, డౌన్‌హిల్ ప్రాంతంలో ప్రైవేట్ ప్రకటనలు, ఫ్లెక్సీలు నిషేధించబడినందున, ఏటువంటి ఫ్లెక్సీలు అనుమతించకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు.దేవాలయానికి చెందిన భూములు, ఖాళీ ప్రదేశాలు ఆక్రమణకు గురికాకుండా కంపౌండ్ వాల్‌లు, బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనధికారికంగా ఏర్పాటు చేసిన షాపులు, స్టాళ్లు, ఇతర వినియోగాలు దేవాలయ పరిధిలో, ఖాళీ ప్రదేశాల్లో లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కార్యనిర్వహణాధికారి ఆదేశించారు. భక్తులకు మెరుగైన సేవలు అందించుటకు ప్రసాద విథరణలో పరిమాణం పెంచి, నాణ్యత, రుచి మెరుగుపరచాలని సూచించారు.పారదర్శకంగా టెండర్లు, లీజులు,అలాగే దేవాలయానికి సంబంధించిన టెండర్లు, లీజులు పారదర్శకంగా, సమర్థవంతంగా, పక్షపాతం లేకుండా నిర్వహించాలనీ, దేవాలయ నియంత్రణలో ఉన్న అన్ని షాపుల వద్ద ధరల వివరాలతో బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కార్తీకమాసం చివరి వారాంతంలో దేవాలయానికి విచ్చేసే భక్తులకు సౌకర్యవంతమైన, ఆధ్యాత్మికంగా తృప్తికరమైన దర్శనానుభూతి కల్పించడానికి సిబ్బంది అందరూ పని చేయాలని ఆదేశించారు. కార్యనిర్వహణాధికారి భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు పూర్తిగా చేయబడుచున్నవిగా, భక్తులు దర్శనానికి విచ్చేసే సందర్భంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదని, ప్రతి విభాగంలోని సిబ్బంది భక్తులకు సేవభావంతో వ్యవహరించాలని ఆదేశించారు.

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలం



*తుర్కపల్లి ,నవంబర్ 13 ప్రభాతవా* బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలం చొక్లా తండా లో కుటుంబాల సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టు పనులు 90 శాతం నిర్మాణం పూర్తయిందని అధికారులు చెబుతున్నా ఎందుకు నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం, రైతులకు సాగు, త్రాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.నిర్వాసితులకు సంబంధించిన గ్రామమైన చొక్లా తండాకు నేటి వరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని, సుమారు 16 సంవత్సరాల నుండి ప్రాజెక్టు పనులు ప్రారంభమైన నేటి వరకు ఎందుకు నిధులు కేటాయించలేదని అన్నారు.గ్రామంలో భూ నిర్వాసితులు భూములు అమ్ముకోలేక, పిల్లల పెండ్లిలు చేయలేక, అప్పులు తట్టుకోలేక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు.మార్కెట్ రేటు వేరు రిజిస్ట్రేషన్ రేటు వేరు అని రైతులు రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం భూములు కోల్పోతున్న అయినప్పటికీ నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి ఇవ్వాలని, భూ నిర్వాసితులకు ఇండ్లకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, వెంకటేశం, మాజీ సర్పంచ్ భూక్య సరిత రామ్, మోతిలాల్, బద్రు, మీటియా, భాస్కర్, సుగుణ, బాబు, సుశీల, మంజుల పాల్గొన్నారు


# రెండవ రోజు ఘనంగా పుష్కర వార్షికోత్సవాలు.



*యాదగిరిగుట్ట, నవంబర్ 13,ప్రభాతవార్త:* యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లోని శ్రీమణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరాశక్తి పీఠం,శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయం లో పుష్కర వార్షికోత్సవాలు రెండవ రోజు అంగరంగ వైభవంగా జరిగాయి...రెండవ రోజు పుష్కర వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో ప్రాతఃకాల పూజ,స్థాపిత దేవతా పూజ,స్థాపిత దేవతా హోమములు మూల మంత్ర హోమములు,మూల మంత్ర జపము,నవచండీ పారాయణములు నిర్వహించి శ్రీ సుదర్శన నారసింహా హోమము, శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి కళ్యాణ మహోత్సవం తీర్థ ప్రసాద వితరణ కన్నుల పండుగగా నిర్వహించారు ఆలయ నిర్వాహకులు..వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు..సాయంత్రం ప్రదోష పూజ మంగళ హారతి, అవధారయలు, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వితరణ చేశారు..పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు..పలువురు భక్తులు భజనలు, భక్తి గీతాలపాలనలు చేశా రు...14 వ తేదీన ఉదయం 7 గంటలకు స్థాపిత దేవతా పూజ, ఉదయం 8 గంటలకు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలమూర్తికి పంచమృత నిజాభిషేకం, శత ఘటాభిషేకము, ఉదయం 10 గంటలకు రుద్రహోమము, చండీ సప్త శతీ హోవనము, మహాబలి నివేదన, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, ధ్వజావరోహణము, ఋత్విక్ సన్మానం, మధ్యాహ్నం 1 గంటలకు అన్న ప్రసాద వితరణ చేయనున్నట్టు వెల్లడించారు ఆలయ అధ్యక్షుడు బెజుగం వెంకట నర్సయ్య..చివరి రోజు పుష్కర వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తో పాటు పలువురు ప్రముఖులు హాజరు అవుతార న్నారు...లోటస్ టెంపుల్ లో జరిగే పుష్కర వార్షికోత్సవాలకు భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున్న తరలిరావాలని కోరారు..రెండవ రోజు పూజల్లో గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నంసింహా రావు, అధ్యక్షుడు బెజుగం వెంకట నర్సయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు పొద్దుటూరి రాజే శ్వర్ రావు, ఉపాధ్యక్షులు బెజుగం శివకు మార్, ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్, కోశాధికారి బచ్చు చండీశ్వర్, కార్యదర్శి ఉమ్మడి శ్రీనివాస్, భూపతి రాజు, రావూరి వెంకటేశ్వర్లు, కుంచకూరి మురళి, తిప్పిరిశెట్టి కృష్ణమూర్తి పాల్గొన్నారు..




## నూతన వధూవరులను ఆశీర్వదించిన.. ఎమ్మెల్యే



*ఆలేరు, నవంబర్ 13,ప్రభాతవార్త* ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పెట కు చెందిన కుళ్ళ బుచ్చయ్య, బుచ్చమ్మ కుమారుడు కుళ్ళ వెంకటేశ్వర్లు, హేమలత, వివాహం గురువారం ఆలేరు పట్టణం కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా వివాహం కు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ఓ బి సి రాష్ట్ర మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, పెరపు రాములు, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, సత్తయ్య, సిద్దులు, శ్రీకాంత్, శ్రీధర్, శ్రీనివాస్, వెంకటేష్, వట్టిపల్లి మల్లేష్,శ్రీనివాస్,కుండే సంపత్,రాయపురం నర్సింహులు, అంగడి ఆంజనేయులు, పిక్క శ్రీనివాస్, సిద్దిరాజు,జుకంటి రమేష్, పెరపు శ్రీశైలం, జహంగీర్,దొంతుల ఎల్లేష్, సంగి నాగరాజు, పల్లె మహేష్, తదితరులు పాల్గొన్నారు

## సోలార్ మోడల్ విలేజ్‌గా కొలనుపాక ఎంపిక



*ఆలేరు, నవంబర్ 13, ప్రభాతవార్త,* ఆలేరు మండలం కొలనుపాక గ్రామం సోలార్ మోడల్ విలేజ్‌గా ఎంపిక అయింది. ఈ సందర్భంగా రెడ్కో జిల్లా మేనేజర్ (డి ఎం) గురువారం గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను, గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. గ్రామంలో సోలార్ వ్యవస్థ అమలు, విద్యుత్ వినియోగం తగ్గింపు చర్యలపై అధికారులతో చర్చించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. కొలనుపాకను జిల్లా స్థాయిలో ఆదర్శ సోలార్ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతాయి అన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీరాజ్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డిమాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నర్సింహులు,ఏ ఈ వెంకటేష్, గంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ హెల్డ్ టికెట్ పరికరం విరాళము.



*యాదగిరిగుట్ట, నవంబర్ 13,ప్రభాతవార్త:* యాదగిరుషునికి కంట్రోల్ పి టెక్నో సోలుష్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ , టి వి ఎస్ ఎలక్ట్రానిక్స్, వారు దేవస్థానమునకు సుమారు యాభై వేయిల రూపాయల విలువ గల రెండు హాండ్ హెల్డ్ టికెట్ ప్రింటింగ్,శీఘ్రి కోడ్ వాలిడేషన్ పరికరములు విరాళంగా సమర్పించారు . ఇట్టి పరికరములను టి వి ఎస్ ఈ టెక్నో హెడ్, సరోజ్ కుమార్ సాహు దేవస్థానం ఈ ఓ కి అందజేశారు . ఇట్టి పరికరములు ఒకటి రూ.150. దర్శనముల టికెట్ స్కాన్ చేయుటకు, మరొకటి రూ.300.ల బ్రేక్ దర్శన టికెట్ స్కానింగ్ కు వినియోగించబడును . ఈ ఆధునిక పరికరాల వినియోగం ద్వారా దేవస్థానంలో టికెట్ల ధృవీకరణ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారి, భక్తులకు వేగవంతమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని ఈ ఓ తెలిపారు.

# రాజీనామా చేస్తేనే 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత లభిస్తుంది

*తిరుమలగిరి నవంబర్ 13 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, బిజెపి పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తేనే 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత లభిస్తుంది. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభూ అన్నారు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చర్చి చట్టబద్ధత కల్పించాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు తిరుమలగిరి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాన్ని. బీసీ జెఎసి ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి అపాయింట్మెంట్ తీసుకొని రాష్ట్రంలో ఉన్న ప్రజా సంఘాలతో, వివిధ రాజకీయ పార్టీలతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రం తో చర్చలు జరపి ఒత్తిడి తీసుకొని రావడమే కాకుండా జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలోని ముఖ్యమైన పార్టీల వ్యవస్థాపక అధ్యక్షులతో మాట్లాడి పార్లమెంటులో రిజర్వేషన్లపై మాట్లాడే విధంగా ఒత్తిడి తెస్తే కేంద్ర ప్రభుత్వంలో ఒక ఆలోచన మొదలవుతందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో విద్యా, ఉద్యోగ రాజకీయ 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను ప్రవేశపెడితే, ఆ బిల్లులను భారతీయ జనతా పార్టీ తో పాటు అన్ని రాజకీయ పార్టీలు కూడా మద్దతు పలకడం జరిగిందని అన్నారు. 42 శాతం




రిజర్వేషన్లు చట్టబద్ధత చెందాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, బిజెపి పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తే కేంద్ర ప్రభుత్వంలో అలజడి మొదలు కావడం జరుగుతుందని తద్వారా 50!! సీలింగ్ ఉందో, ఆ సీలింగ్ మీద పునః సమీక్ష జరిపి రాజ్యాంగ సవరణ చేసి రిజర్వేషన్లు చట్టబద్ధంగా కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. రాజీనామా కోసం రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఎంపీలు బిజెపి పార్టీ ఎంపీ లు పదవులకు త్యాగం చేసి బీసీల పక్షాన నిలబడాలని అన్నారు. బీసీల పక్షాన నిలబడిన ఎంపీలకు తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ, బీసీ సమాజం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రాజకీయ పార్టీ నాయకులు కొత్తగట్టు మల్లయ్య, కోమ్మినేని సతీష్ కుమార్, చేను శ్రీనివాస్, మెల్కాపురి శ్రీకాంత్ గౌడ్, గిలకత్తుల రాము గౌడ్, అలకుంట్ల బాలకృష్ణ,వంగరి బ్రహ్మం, చింతకింది సోమనారాయణ, అలకుంట్ల బాలకృష్ణ, పులిమామిడి సోమయ్య, పసునూరి శ్రీనివాస్, దుస్సా రామ్మూర్తి, కాశీం, చాంద్ పాషా, గంటా సందీప్,పులిమాటి వెంకన్న, ముద్దంగుల యాదగిరి, బురుగుల ప్రభాకర్, సోమరాజు, బోనగిరి ముత్తయ్య, సుంకరి కిరణ్, అనగందుల మల్లేష్, వంగరి కిషన్, శ్యామల రమేష్, శీలం ఉపేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# .క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

*నూతనకల్.. నవంబర్ 13 ప్రభాతవార్త*



క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎల్ చరణ్ నాయక్ కోరారు.గురువారం మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా టీబీ పరీక్షలు నిర్వహించారు.క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి చికిత్సను ప్రారంభించాలని రెండు వారాలకు మించి దగ్గు,బరువు కోల్పోవడం,తెమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు.20 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉషారాణి,సీతారామ్ రెడ్డి,ఆశాలు తదితరులున్నారు

# జాతిని ఏకీకృతం చేయడంలో ఎనలేని కృషి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జాతీయ సమైక్యత, దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్రఎనలేనిదనిఎంపీ, రాజ్యసభ సభ్యులు కేశ్రీ దేవ్ సిన్హా జ్వాల అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని ప్రజలలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించేందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ సహకారంతో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోఏర్పాటు చేసిన "సర్దార్ 150 యూనిట్ మార్చ్" ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం, యువత ఆలోచనల ను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా యూనిట్



మార్చ్ కు హాజరైన అధికారులు, విద్యార్థులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాణం చేశారు.ఈ యూనిట్ మార్చ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బయలుదేరి పి ఎస్ ఆర్ సెంటర్ మీదుగా సద్దల చెరువు వరకు కోనసాగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి వెంకట్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, యూత్ కోఆర్డినేటర్ రాజేష్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు .

# తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

## ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలి.

*తిరుమలగిరి నవంబర్ 13 ప్రభాతవార్త*



రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు యూనివర్సిటీలలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (పి.ఎస్.యు) రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలో పి.ఎస్.యు కార్యాలయంలో నిర్వహించారు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల తీవ్ర నిరక్ష ్యం వహిస్తుందన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంతభవనం లేక వసతులు లేమితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల ప్రారంభమై రెండవ విద్యా సంవత్సరం ముగిసిపోతున్న నేటి వరకు భవన నిర్మాణానికి సంబంధించి చర్యలకు పూనుకోకపోవడమేంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కళాశాలలోనే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి. వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సంక్షేమ హాస్టళ్ళు, కేజీబీవీలు, గురుకులాల్లో పెండింగ్ లో ఉన్న మెస్ ఛార్జీలు, కళాశాల విద్యార్థులకు ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలి అని ప్రభుత్వాన్ని కోరారు పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీల వరకు ఖాళీగా ఉన్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరీష్, నవీన్, అజయ్, మదన్, మానస, వైష్ణవి, సంతోష్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

వేదింపులకు, దాడులకు గురవుతున్న బాలలకు, మహిళలకు నైతికపరమైన, సామాజిక పరమైన భద్రత, బరోసా, ధైర్యం కల్పించడమే జిల్లా షీ టీమ్స్, పోలీస్ భరోసా సెంటర్స్ లక్ష ్యమని ఎస్పీ నరసింహ అన్నారు. జిల్లా కేంద్రం లో జాతీయ రహదారి వెంట గల పోలీస్ మహిళా భరోసా సెంటర్, జిల్లా షీ టీమ్స్ కార్యాలయాలను సందర్శించి రికార్డ్స్ ను పరిశీలించారు. మహిళా, పిల్లల రక్షణ చట్టాలు, శిక్షల అమలు గురించి ప్రజలకు వివరించాలని భరోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు. మహిళల, పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ ను పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. వేదింపులు, అత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యం పరమైన సదుపాయాలు, సామాజిక భద్రత, నైతిక భద్రత, మానసిక ధైర్యం, అవసరమైన వారికి చదువు అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ, బాధితులకు మనోధైర్యం కల్పించే విధంగా రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో జిల్లా బరోసా సెంటర్ ను ఏర్పాటు



చేయడం జరిగినదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, పట్టణాలు, కాలనీలలో భద్రత చట్టాల అమలు గురించి, పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యల గురించి, అపరిచిత వ్యక్తుల ప్రవర్తన, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని సూచించారు. రద్ధి ప్రాంతాల్లో ఆకతాయిలపై నిగా ఉంచాలి, విద్యాసంస్థల్లో కమిటీలు ఏర్పాటు చేయాలి ఎలాంటి సమస్య వచ్చిన, వేదింపులు జరిగిన సమాచారం వచ్చేలా నిఘా ఉంచాలి అని ఆదేశించారు. భరోసా సెంటర్ మహిళా ఏఎస్ఐ సైదావి, బారోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జిల్లా ఎస్పీ నరసింహ గురువారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో ఉన్న పలు రికార్డులను, పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిసరాలు, ఫిర్యాదుల నిర్వహణ, రిసెప్షన్ మేనేజ్మెంట్ మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులతో మాట్లాడి ఫిర్యాదులను త్వరితగతిన పరిశీలించాలని ఎస్సైని ఆదేశించారు. జాతీయ రహదారి వెంట పటిష్టమైన నిగా ఉంచి భద్రత పర్యవేక్షణ చేయాలని అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణా రోడ్డు ప్రమాదాలను పటిష్టంగా నిర్మూలించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి నుండి ఫిర్యాదులు స్వీకరించాలని, వారితో మర్యాదగా, గౌరవంగా నడుచుకోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదు పై వెంటనే త్వరితగతిన స్పందించి, ప్రాథమిక విచారణను వేగంగా నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో ఎలాంటి జాప్యం ఉండవద్దని సూచించారు. సంఘటనలపై, పిర్యాదులపై త్వరగా కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగంగా చేయాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు అమలైయ్యేలా నాణ్యమైన దర్యాప్తు చేయాలని అన్నారు, ప్రతి ఫిర్యాదు పై రసీదు ఇచ్చి పారదర్శకంగా విధులు నిర్వర్తించాలన్నారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తేవాలని, జట్టుగా పనిచేయాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాలను కట్టుదిట్టంగా నివారించాలని ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బైండోవర్ చేయడం, వాహనాలను సీజ్ చేయడం లాంటి చర్యలు అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులోకి ఉండే విధంగా విజువల్ పోలీసింగ్ నిర్వర్తించాలి, డయల్ 100 ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాత్రిళ్ళు పెట్రోలింగ్ పకడ్బందీగా చేయాలని, జాతీయ రహదారి



వెంట నిఘా ఉంచాలని సూచించారు. రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోరూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# చౌటుప్పల్ లో కంటి పరీక్షలు

*చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలో, చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో కంటి పరీక్షలు చేయించుకోలేని వారికి గురువారం మరోసారి చౌటుప్పల్ పట్టణంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. వ్యవసాయ పనుల దృష్ట్యా, వ్యక్తిగత కారణాల వల్ల మున్సిపాలిటీలో, మండలంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలకు హాజరు కాని వారికి మరోసారి కంటి పరీక్షలు చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలు, చౌటుప్పల్ పట్టణంలోని పలు వార్డుల నుండి కంటి సమస్యలున్న ప్రజలు క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. 47 మంది కి డాక్టర్లు కంటి



పరీక్షలు నర్వహించగా వారిలో 27 మందికి కంటి ఆపరేషన్లు చేయాల్సి ఉన్నట్టుగా గుర్తించారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిలో అనారోగ్య కారణాల వల్ల ముగ్గురు, వ్యక్తిగత కారణాల వల్ల మరో 5 గురు వెళ్లలేకపోయారు. మిగిలిన 19 మందిని కంటి ఆపరేషన్ల కోసం వెంటనే హైదరాబాద్ కి తరలించారు.




# డ్రగ్స్ నిర్మూలనకు అన్ని శాఖలు కృషి చేయాలి

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డ్రగ్స్ నార్కోటిక్ పై జిల్లా ఎస్పి కే. నరసింహ తో కలిసి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల విద్యార్థుల జీవితాలు ఎలా పాడవుతున్నాయో తెలియజేసేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, మెడికల్ షాపులలో డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టాలని, ఎక్సైజ్ అధికారులు గుడుంబా, సారా, కల్తీ మద్యాన్ని నిర్మూలించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ,పోలీస్, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ ,వైద్యశాఖలు సమన్వయం తో పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్లలో,హాస్టల్స్ లో, కస్తూర్బా గాంధీ విద్యాలయం లలో తనిఖీ చేయాలని యాంటీ డ్రగ్స్ పై పాఠశాలలు, కళాశాలలు యూనివర్సిటీలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని శాఖలు సమన్వయంతో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖలు సహకరించాలని, పోలీస్ శాఖ ఎక్కడ కార్యక్రమాలు నిర్వహించిన మత్తు పదార్థాలు, డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, గంజాయి ,మత్తు పదార్థాలు లాంటి చెడు వ్యసనాలకి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పాఠశాలలు ,కాలేజీలలో నిఘా పెట్టాలని, అలాగే విద్యార్థులు,టీచర్లతో ఆంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేయించాలని, ఇటీవల కాలంలో మత్తు పదార్థాలు ఈ సిగరెట్స్, చాక్లెట్స్, లిక్విడ్ రూపంలో,అలాగే అల్ప్రాజులుం టాబ్లెట్స్ రూపంలో,సరఫరా చేస్తున్నారని ఇటువంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీస్ శాఖ కు సమాచారం ఇచ్చే విధంగా అవగాహన కల్పిస్తున్నామని, నకిలీ లిక్కర్, నల్ల బెల్లం,పట్టిక,అల్ప్రాజులం టాబ్లెట్స్ లాంటివి ఉపయోగించటం వల్ల మనుషులు మరణించడానికి కారణాలు అవుతున్నాయని, అలాంటి వాటికి జిల్లాలో ఆస్కారం లేదని, మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపుటకు పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఎస్పీ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్,డి ఆర్ డి ఏ పిడి వి.వి. అప్పారావు, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, డీఎస్పీ ప్రసన్నకుమార్, అబ్కారి సూపరింటిండెంట్ లక్ష్మా నాయక్,డి పి ఓ యాదగిరి,డ్రగ్ ఇన్స్ పెక్టర్ సురేందర్, ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్, విద్యాశాఖ కోఆర్డినేటర్ రాంబాబు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి

*సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 13ప్రభాతవార్త,*

భువనగిరి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ స్కూల్ లను, గిరిజన సంక్షేమ కళాశాల రెసిడెన్షియల్, సర్వేలు తెలంగాణ గురుకుల కళాశాలలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల హాజరు పెంచాలని, సిలబస్ పూర్తి చేసి స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు. ప్రాక్టికల్స్ నిర్వహించి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని కళాశాలల ప్రిన్సిపల్సుకు, అధ్యాపకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, గిరిజన



సంక్షేమ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లింగస్వామి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీప జోషి, తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సతీష్ మరియు ఆయా కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి

*పరకాల నవంబర్ 13 (ప్రభాత వార్త)*

బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆల్ ఇండియా వాల్మీకి యూత్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోదా రామకృష్ణ డిమాండ్ చేశారు.గురువారం పరకాల పట్టణం లోని బస్టాండ్ కూడలి వద్ద బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (బిసి.జేఏసీ) ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష ను సోద రామకృష్ణ దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారంగా కుల గణన చేసి బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తూ శాసనసభలో తీర్మానం చేసి ఆమోదం కోసం గవర్నర్ కు పంపించారన్నారు. గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్ పెట్టి కాలయాపన చేస్తుంటే చిత్త శుద్ధితో జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావలసిన హక్కులు, రిజర్వేషన్లకు ఆ చట్టాన్ని పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం బీసీ 42 శాతం బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జి ఆముదాలపెల్లి మల్లేష్ గౌడ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పద్మశాలి సంఘం నాయకులు పోరండ్ల సంతోష్, సమన్వయ కమిటీ సభ్యులు ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, సీతారాంపూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు నల్లెల్ల అనిల్ కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోడెల శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు బండి సదానందం గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు మార్క రఘుపతి గౌడ్, రజక సంఘం అధ్యక్షుడు మాదాసి రామ్మూర్తి, వడ్ల సంఘం నాయకులు బాలాజీ స్వామి, కామరెడ్డి పల్లె బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోడెల సతీష్, ముదిరాజ్ సంఘం నాయకులు దామ అనిల్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొమ్మాటి సతీష్, రాయపర్తి శ్రీధర్, బిసి జాయింట్ రియాక్షన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తుల సౌకర్యార్థం మంచినీటి బోరు ఏర్పాటు

*చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలోని వలిగొండ రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు, భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన సొంత నిధులతో వేయించిన బోర్ ను గురువారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. సొంత నిధులతో బోర్ వేయించిన విప్లవ కుమార్ గౌడ్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, మొగుదల రమేష్ గౌడ్, తోర్పునూరి నర్సింహా, సందగళ్ళ సతీష్, పాక చిరంజీవి యాదవ్, తోర్పునూరి రవి, చెరుకు అశోక్, కళ్లెం నాగరాజు, చెవగొని మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య స్లీప్ స్టోర్ ప్రారంభం

*చౌటుప్పల్, నవంబర్ 13ప్రభాతవార్త*

కేంద్రంలోని కంఠమహేశ్వర కాలనీ లో నూతనంగా నిర్వహకుడు పొలగోని వెంకటేష్ ఏర్పాటు చేసిన సూర్య స్లీప్ స్టోర్ ను గురువారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చేతులమీదగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత స్వశక్తితో ఎదగాలని అన్నారు. అన్ని ఇంటి సంబందించిన బెడ్స్ హోల్ సెల్ ధరలకే 40 శాతం డిస్కౌంట్ తో లభించును అని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేన రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా,మాజీ వార్డు కౌన్సిలర్ సందగళ్ల విజయసతీష్, బొంగు జంగయ్య, బత్తుల విప్లవ్ కుమార్, లగ్గొని వెంకటేష్, షేక్ జావిద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి.. ఎస్సై జిల్లా కేంద్రం కు అటాచ్.

*.తిరుమలగిరి నవంబర్ 13 ప్రభాతవార్త*



తిరుమలగిరి. పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు గురువారం జిల్లా కేంద్రానికి అటాచ్ అయినట్లు తెలుస్తోంది. విధుల్లో అలసత్వం ప్రదర్శన పట్ల జిల్లా కేంద్రానికి పంపినట్టు తెలుస్తుంది. ఇతని కంటే ముందు పని చేసిన ఎస్ఐ సురేష్ పిడిఎస్ బియ్యం వ్యాపారితో ఒప్పందం కుర్చుకొని లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండ్ గా పట్టుబడ్డాడు. గతంలో పనిచేసిన ఎస్సైలు కూడా ఇప్పటివరకు అందరూ జిల్లా కేంద్రానికి అటాచ్ అవుతున్నారు మహేష్ మరియు శివకుమార్ ఎస్ఐలు మినహాయించి ఏ ఒక్కరు కూడా వేరే చోట పోస్టింగ్ తీసుకోలేదు ఇప్పటివరకు ప్రతి ఒక్కరు సివిల్ తగాదాలలో తలదూర్చడంతో పాటు భార్యాభర్తల పంచాయతీలు ఇషిక వీటిక వ్యాపారుల వద్ద నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడినందుకు తిరుమలగిరి స్టేషన్లో పనిచేసిన ప్రతి ఒక్క ఎస్సైని జిల్లా కేంద్రానికి అటాచ్ చేస్తే పోతున్నారు. ఈ మధ్యకాలంలో వచ్చిన వెంకటేశ్వర్లు అతని పనితీరు సరిగ్గా లేకపోవడంతో జిల్లా కేంద్రానికి అటాచ్ చేస్తున్నట్లు తెలుస్తుంది.

# పరకాల రహదారులు లారీల మయం

ఇళ్ళకు వెళ్లాలంటే భయం .. అడ్డగోలుగా దుమ్ము ధూళీ

*( పరకాల ప్రభాత వార్త)*

పరకాల నియోజకవర్గ కేంద్రం పరిధిలోని ప్రధాన రహదారులన్నీ లారీలు, భారీ వాహనాల మయంగా మారాయి. ఆ రోడ్లపై ఇళ్ళకు వెళ్లాల్సిన వారు అపారమైన అడ్డగోలు దుమ్ము, ధూళీతో జంకుతున్నారు. నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా ప్రధాన రహదారులపై భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయిఆటంకంగా పరిణమిస్తున్నాయి.

# బిసీల రిజర్వేషన్ల కొరకు ఐక్యంగా పోరాటం చేద్దాం

*సూర్యాపేట టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త:*

బిసిల రిజర్వేషన్ల కొరకు ఐక్యంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో రాష్ట్ర బిసి జెఎసి పిలుపు మేరకు బిసి ధర్మదీక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు కొరకు బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షులు చలమల నరసింహ బి



ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర్లు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు డేవిడ్ కుమార్ మట్టపల్లి సైదులు నేరేళ్ల మధు గౌడ్ బొమ్మగాని శ్రీను సకినాలకృష్ణ అఖిలపక్ష..బిసీల రిజర్వేషన్ల కొరకు ఐక్యంగా పోరాటం చేద్దాం..

# అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం

*సూర్యాపేట టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం మరియు చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం ఘనంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం లోని సమావేశ మందిరం నందు జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు నిర్వహిచటం జరిగినది ఈ సందర్భంగా జిల్లా హాస్పిటల్ నుండి ప్రత్యేక డాక్టర్ ద్వారా వయో వృద్ధులకు వారికి ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించటం తో పాటు వయస్సు లో వారు ఆరోగ్య పరంగా తీసుకోవలసిన జాగ్రతల పై అవగాహన కల్పించారు మరియు బ్రహ్మ కుమ్మరిస్ సంస్థ నుండి హేమలత శాంతి, ఆరోగ్యం తో పాటు మనస్సు స్వేచ్ఛ యుక్తం గా ఎలా జీవించాలి అని పూర్తి వివరణ తో వారు వయో వృద్ధుల కు అవగాహన కల్పించారు. జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు, మాట్లాడుతూ వృద్ధులు ఎవరికైనా ఏమైనా సమస్య లు



ఉంటే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలనీ ఈ సందర్భంగా అన్నారు మరియు సీనియర్ సిటిజన్ యాక్ట్ పై అవగాహన కల్పించారు. ఈ యొక్క కార్యక్రమం లో వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ !! అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు , సభ్యులు, జి. విద్య సాగర్ ఎస్ డి.హమీద్ ఖాన్ ,గజ్జల కృష్ణా రెడ్డి,పురుషోత్తం,చంద్రిక ,హుస్సైనా, వినోద్ కుమార్,సిబ్బంది పాల్గొనారు.

# అర్వపల్లి సెంటర్‌లో ప్రజా భరోసా కార్యక్రమం

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 13 (ప్రభాత వార్త)*

పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న "ప్రజా భరోసా" కార్యక్రమంలో భాగంగా ఈరోజు అర్వపల్లి సెంటర్‌లో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్వపల్లి సబ్ఇన్‌స్పెక్టర్ ఈటా సైదులు అన్ని రకాల వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రత, ప్రజా రక్షణ అంశాలపై సూచనలు అందించారు. ఎస్.ఐ సైదులు మాట్లాడుతూ వాహనదారులు ఎల్లప్పుడూ నియమాలను పాటించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, కూలి పనులకు వెళ్లే కూలీలను గూడ్స్ వాహనాలలో తరలించకూడదని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, తప్పుడు మార్గాల్లో వాహనాలు నడపరాదని, రైతులు వ్యవసాయ వాహనాలను తప్పుడు దారుల్లో తీసుకెళ్లకూడదని సూచించారు. అలాగే రహదారులపై ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయరాదని, రోడ్లను ఎక్కడపడితే అక్కడ దాటకూడదని, పశువులను రోడ్ల



వెంట తొలకెళ్లరాదని తెలిపారు. ప్రయాణ సమయంలో మూలమలుపుల వద్ద ఇండికేటర్లు, లైట్లు తప్పనిసరిగా ఉపయోగించాలని, మద్యం మత్తులో లేదా నిద్ర మత్తులో వాహనాలు నడపరాదని హెచ్చరించారు. దూర ప్రయాణాలు చేసే సమయంలో మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలని, క్లిష్ట పరిస్థితుల్లో లేదా క్లిష్ట సమయాల్లో ప్రయాణాలను వాయిదా వేయడం మంచిదని సూచించారు. వాహనాలు ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉండేలా చూసుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్, అనుమతి పత్రాలు, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని డ్రైవర్లను ఆదేశించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల నవంబర్ 13 (ప్రభాత వార్త)*



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి జరుగుతుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారంనడి కూడ మండలంలోని. చర్లపల్లి, పులిగిల్ల ,రాయపర్తి, నర్సక్కపల్లి,చౌటుపర్తి, నడికూడ ,ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాలలో 1కోటి43 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు రేవూరి ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తోలుత వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి నర్సింగాపూర్ గ్రామం వరకు ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు..రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిలు చెల్లించండి

*నవంబర్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏకశిలా జయశంకర్ పార్కు వద్ద" ధర్నా ఖికార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం ను ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మరయు వి.బాబురావు పూర్వ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రారంబించారు. అనంతరం రాష్ట్ర కో కన్వీనర్ జిల్లా అధ్యక్షుడు శ్రీదర్ల ధర్మేంద్ర అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అధ్యక్షుడు ప్రారంభోపన్యాసం చేస్తూ మార్చి 2024 నుండి రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గతంలో కలెక్టర్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞాపన పత్రములు కూడా సమర్పించడమైనది. కానీ ప్రభుత్వం నుండి ఏ విధమైన స్పందన రాక పోవడం తో ఈ రోజు గురువారం" ధర్నా "కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి సంఘీభావంగా ధర్నా కార్యక్రమం కు హాజరై మాట్లాడుతూ..మీ బాధలు మాకు అర్థమైనవని రిటైర్మెంట్ బకాయిలు మరియు బెనిఫిట్స్ ఆపడం సరికాదు వెంటనే చెల్లించాలని నేను శాసనమండలి లో పోరాడుతానని హామీ ఇచ్చారు వారితో పాటు మాజీ శాసనసభ్యులు వినయ్ భాస్కర్, పూర్వ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు ధర్నా కార్యక్రమానికి సంఘీ భావం ప్రకటించారూనికి 120 మంది వరకు హాజరైనారు హాజరైన వారిలో పి.అశోక్ ,రఘువీర్, డాక్టర్ దుర్గం రవి, మిరియాల రమేష్, కె. శ్రీనివాస్, పి.రాజి రెడ్డి,పి.సంజీవ రెడ్డి, సారయ్య, రాజేందర్, కే.శ్యామ్ రావు, జే.మహేందర్ రావు, ఎం.సంజీవరెడ్డి, సాంబయ్య, శ్యాంసుందర్, డాక్టర్ బి. కృష్ణమూర్తి, సి.హెచ్. సంజీవ రావు, వాసుదేవ్, వి.కొమురెల్లి, వసుమతి, మూర్తి, తదితరులు 120 మంది పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్

*తిరుమలగిరి నవంబర్ 13 ప్రభాతవార్త*



తిరుమలగిరి పట్టణంలోని ఆర్ వి ఎస్ కన్వెన్షన్ హాల్లో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ గురువారం నాడు తుంగతుర్తి మండలం బండరామారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పులుసు ఇందిరమ్మ ఉప్పలయ్య గౌడ్ కుమార్తె రమ్యశ్రీ యశ్వంత్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గొలుసుల మల్లయ్య మాతృమూర్తి మైసమ్మ ఇటీవల మరణించడంతో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం బీఆర్ఎస్ నాయకులు పల్లెర్ల సురేష్ కుమారుడు చరణ్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్ల పెళ్లి ఉప్పలయ్య వెంకన్న రవి బాలాజీ నాయక్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిందితుల అరెస్ట్

*మిర్యాలగూడ, నవంబర్ 13 ప్రభాతవార్త*

గంజాయి నిందితులను మిర్యాలగూడ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. గురువారం మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండల పరిధి గూడూరు వద్ద గల యాదాద్రి వెంచర్ లో గంజాయి రవాణా చేస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేపట్టినట్లు చెప్పారు. నల్గొండ చర్లపల్లికి చెందిన షేక్ రియాజ్, పట్టణంలోని రవీందర్ నగర్ చెందిన ఫోటోగ్రాఫర్ కామాజి వంశీ పట్టుబడగా ..... మాచర్ల కు చెందిన అమరలింగం, స్థానిక ఎన్ ఎస్పీ క్యాంపుకు చెందిన పులిజాల లక్ష్మీనారాయణ అలియాస్ సాయి పరారీలో ఉన్నట్లు చెప్పారు. పట్టుబడిన వారి నుంచి 250 గ్రాముల గంజాయి, మొబైల్ స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ పంపినట్లు చెప్పారు. నిందితులను పట్టుకున్న ఎస్ఐ2 సైదులు, ఏఎస్ఐ రాములు నాయక్, రైటర్ సైదా నాయక్, కానిస్టేబుల్స్ నరేష్, ఉష, క్లూస్ టీమ్ సిబ్బంది ప్రభు ను మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్ డీ ప్రసాద్ అభినందించారు

# ఎస్ జిఎఫ్ రాష్ట్రస్థాయి పరిశీలకులుగా కోనేటి గోపాల్

*.భువనగిరి రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త:*



రంగారెడ్డి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 16 వరకు సికింద్రాబాద్ లోని జింఖానా మైదానంలో జరుగు పాఠశాల క్రీడల సమాఖ్య 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బాల,బాలికల అథ్లెటిక్స్ మీట్ కు మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కోనేటి గోపాల్ ను టోర్నమెంట్ పరిశీలకులుగా నియమించినట్లు పగిడిపల్లి ప్రధానోపాధ్యాయురాలు నిర్మలజ్యోతి తెలిజేశారు. రాష్ట్ర పరిశీలకులుగా నియమితులైన కోనేటి గోపాల్ ను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ,ఎం ఈవో రోజారాణి ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రటరీ దశరథ రెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా మారారు

*నవంబర్ 13, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్*

:రెండు మూడు రోజుల నుంచి బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టారు... పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా ఉండటం కరెక్ట్ కాదు, ఈ రోజు వరంగల్ కమిషనర్ కి ఇదే విషయం తెలిపాం అని శాసనమండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి అన్నారు.గురువారం బాలసముద్రంలోని టిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మధుసూదనాచారి మాట్లాడుతూ కేసీఆర్ ఎంత ఎదిగిన కూడా ప్రజాస్వామ్యం లో ఎక్కడ కూడా ఈ విధంగా దిగజారిన రాజకీయాలు చేయలేదు. అసాధ్యం అనుకున్న తెలంగాణ ను సుసాధ్యం చేసి సాధించుకున్నాం. పోలీసు కేసులకు అదరం బెదరంపోలీసులు ఎప్పుడైనా సరే నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలి.వరంగల్ లో ఇప్పుడు పడినటువంటి కుండపోత వర్షాలు 70, 80 ఏండ్లలో ఏనాడూ చూడలేదు.సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో వరదబాధితులను పరామర్శించడానికి వచ్చారు.

# ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



అధిక లాభాలు చేకూర్చేఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లాలోని పిఎసిఎస్ ,అధ్యక్షులు,కార్యదర్శులు ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగుపై సమావేశం నిర్వహించారు.భారత దేశం మలేషియా, ఇండోనేషియా, ఆగ్నేషియా దేశాల నుండి లక్ష కోట్లు ఖర్చుపెట్టి ఏడీబుల్ ఆయిల్ ను దిగుమతి చేసుకుంటున్నదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాలలోని భూములు ఆయిల్ ఫామ్ కు సానుకూలంగా ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వం 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా ఎంచుకొని ముందుకెళ్తుందని, జిల్లాలో ఇప్పటికే 5560 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరిగిందని, 202526 సంవత్సరానికి 3000 ఎకరాలు లక్ష్యంగా ఎంచుకోగా, 2011 ఎకరాలను గుర్తించి, 1139 ఎకరాలకు సబ్సిడీ మంజూరు చేయగా 696 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం పూర్తి అయినదని స్పష్టం చేశారు.వరిలాంటి సాంప్రదాయ పంటలనుండి అధిక లాభాలను చేకూర్చే ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకి ఎకరానికి .50,918 రూపాయలు సబ్సిడీ ద్వారా అందిస్తున్నదని ,ఒక్కసారి మొక్క నాటితే మూడు నుంచి నాలుగు సంవత్సరాల నుండే పంట దిగుబడి వస్తుందని, అలాగే అంతర పంటగా కూరగాయలు, పూలు , కంది,పెసర లాంటి పంటలు సాగు చేసి లాభాలు పొందవచ్చని తెలిపారు. తక్కువ శ్రమతో, తక్కువ నీటి వనరులతో,ఎక్కువ కాలం లాభాలు చేకూర్చే ఆయిల్ ఫామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటలకు తీసుకొని వెళ్లి అక్కడ రైతులకు సాగు కు అయ్యే ఖర్చు, శ్రమ,వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.వ్యాపారం, ఉద్యోగ రీత్యా ఇతర ప్రాంతాలలో నివసించే వారికి స్వగ్రామంలో భూములు ఉంటే పామాయిల్ సాగు అనుకూలంగా ఉంటుందని ఆసక్తి ఉన్న అలాంటి వారిని గుర్తించి సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సంవత్సరం నుండి ప్రతి సహకార సొసైటీ పరిధి లో వెయ్యి ఎకరాల చొప్పున 47 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను అవగాహన పరచాలని సొసైటీ అధ్యక్షులకు,కార్యదర్శిలకు కలెక్టర్ సూచించారు.రైతులు పండించిన పంటను నిలువ చేసేందుకు స్థలం ఉన్న పిఎసిఎస్ లు నాబార్డ్ ద్వారా రుణాలు తీసుకొని గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించుకోని వాటిని అద్దె ప్రతిపాదికన లీజుకి ఇచ్చి రుణాలు చెల్లించుకోవాలని సూచించారు.తదుపరి హార్టికల్చర్ టెక్నికల్ అధికారి మహేష్ పి పి టి ద్వారా ఆయిల్ పామ్ సాగు కి సంబంధించిన అంశాలను వివరించారు.ఈ సమావేశానికి జిల్లా సహకార అధికారి ప్రవీణ్, ఉద్యానవన అధికారి నాగయ్య, వ్యవసాయ అధికారి నివేదిత,నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ అంజయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు,అధికారులు, సిబ్బంది, హాజరయ్యారు.

# దొడ్డు బియ్యానికి రక్షణ ఏది?

### నెలలుగా రేషన్ షాపుల, ఎం ఎల్ ఎస్ పాయింట్లో నిలువలు ఎలకల, పంది కోక్కుల పాలవుతున్న రేషన్ బియ్యం.

### టెండర్ల నిర్వహణపై దృష్టి పెట్టని ప్రభుత్వం

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*





నెలలుగా తరబడి రేషన్ షాపుల గోదాముల్లో, ఎంఎల్ఎస్ పాయింట్లలో నిల్వగా ఉన్న బియ్యం ఇప్పుడు ఎలుకల పాలైపోతోంది. పంది కొక్కులకూ ఆహారమవుతున్న రేషన్ బియ్యం పరిస్థితి పౌరసరఫరాల శాఖ నిర్వీర్యతను బట్టబయలు చేస్తోంది.

### నెలల తరబడి నిల్వలే నష్టానికి కారణం.

..వర్షాకాలంలో తడి పడకూడదని గోదాముల్లోని బస్తాలను ప్లాస్టిక్ షీట్లు కప్పి ఉంచినప్పటికీ, తేమ కారణంగా బియ్యం నాణ్యత దెబ్బతిన్నది. గోదాముల్లో గాలి, కాంతి సరిగా చేరకపోవడంతో ఎలుకలు, పంది కోక్కలు ఆహారముగా చేసుకుంటున్నాయి. ఈ విషయంపై ఉన్నతాధికారులకు డీలర్లు, గోదాముల నిర్వాహకులు పునరావృతంగా ఫిర్యాదులు చేసినా చర్యలేమీ లేవు.

### టెండర్లలో జాప్యంమే ప్రధాన కారణం.

.నెలల తరబడి రేషన్ షాపుల్లో ముక్కిపోతున్న దొడ్డు బియ్యాన్ని తిరిగి తీసుకోవడంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం తీవ్ర నిరక్ష్యం చూపుతోందన్న ఆరోపణలు విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. టెండర్ల నిర్వహణలో ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సివిల్ సప్లై సంస్థ బియ్యం లిఫ్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయకపోవడంతో కొన్ని రేషన్ షాపుల్లో ముక్కిదుర్వాసన వెదజల్లుతున్నాయి.

### ఆర్థికంగా నష్టపోనున్న డీలర్లు..

.పాత స్టాక్ తిరిగి తీసుకునే సూచనలు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో రేషన్ డీలర్లు ఆర్థికంగా నష్టపోవడం ఖాయం. ఒక్కో డీలర్ వద్ద వందల క్వింటాళ్ల బియ్యం నిల్వగా ఉండగా, వాతావరణ పరిస్థితులు ,ఎలకల, పందికొక్కుల వల్ల బియ్యం నిల్వల్లో తేడాలు వచ్చే అవకాశాలు లేకపోలేదు.

### ఎనిమిది నెలలుగా ముక్కిపోతున్న దొడ్డుబియ్యం నిల్వలు..

.ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో సుమారుగా 37,624క్వింటాల దొడ్డు బియ్యం నిల్వలు రేషన్ షాపుల్లో నిలువ ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు.ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో లబ్ధిదారులకుచేరాల్సిన బియ్యాన్ని దొడ్డి దారిన బ్లాక్ మార్కెట్లకు తరలిస్తూ పట్టుబడిన బియ్యం సైతంసుమారుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో223.682 క్వింటాలు బియ్యం గోదాముల్లోపేరుకుపోయి నిల్వ ఉన్నట్లు తెలుస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు ఎం ఎల్ ఎస్ పాయింట్లు పరిధిలో సుమారుగా 185.484 క్వింటాల్ దొడ్డు బియ్యం గత ఏడు నెలలుగా పేరుకుపోయాయి . ఇందులో ఆలేరు ఎం ఎల్ ఎస్ పాయింట్లో 40.569 క్వింటాల, బోనగిరి ఎంఎల్ఎస్ పాయింట్లో 13.700 క్వింటాల, చౌటుప్పల్ ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలో 16.909 క్వింటాల ,మోత్కూరు ఎం ఎల్ ఎస్ పాయింట్ పరిధిలో 104.100 క్వింటాల, రామన్నపేట ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలో 10.150 క్వింటాల దొడ్డిబియ్యం నెలల తరబడి నిలువలు పేరుకపోయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి . కాగా యాదాద్రి భువనగిరి జిల్లా లోని 17 మండలాల్లో పరిధిలో గల 515 రేషన్ షాపుల్లో సుమారుగా 773.536 మెట్రిక్ టన్నుల దొడ్డిబియ్యం నిల్వల్ల సైతం నెలల తరబడి పేరుకుపోయిన అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారు .ఆరా కోరా సౌకర్యాలు కలిగినఅద్దె భవనాల్లో రేషన్ షాపులు నిర్వహిస్తున్న రేషన్ షాపుల్లో దొడ్డిబియ్యం తరలింపు నోచుకోకకొన్ని షాపుల్లో దొడ్డిబియ్యం ముక్కిపోవడంతో పాటు వాటికి పురుగులు పట్టి ఎలుకల పాలవుతున్నాయి.

# ప్రయాణ సమయంలో కూలీలు జాగ్రత్తగా ఉండాలి

*తుంగతుర్తి. నవంబర్ 13.ప్రభాతవార్త*

ప్రయాణికులు డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు పై అవగాహన కల్పించి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద చనిపోతే కుటుంబం రోడ్డున పడుతుంది అని చైతన్యపరిచారు. ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దని ప్రమాదాల బారిన పడవద్దు అని కోరారు. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు రైతులు ప్రయాణ సమయంలో వాహనాలను నెమ్మదిగా నడపాలని అన్నారు, కూలీలు గూడ్స్ వాహనాలపై ట్రాక్టర్స్, బొలెరోలలో కూలీలు ప్రయాణాలు చేయవద్దని కోరారు. సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సూచించారు.



# విద్యార్థుల క్షేత్ర పర్యటన

*మోతె, నవంబర్ 13 ప్రభాత వార్త..*



మోతె మండలంలోని రావిపహాడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం పలు ప్రదేశాలను సందర్శించారు. సిరికొండ శివాలయం, రాఘవపురం సమీపంలోని అటవీ క్షేత్రం, కూడలిలోని పాలేరు సంగమం వద్ద చెక్‌డ్యామ్, చందుపట్ల(బి)లోని మిషన్ భగీరథ వాటర్ శుద్ధీకరణ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాయకపు పరమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆసక్తి, సృజనాత్మకత పెంపొందించేందుకు, ప్రత్యక్ష అనుభవాల ద్వారా అభ్యసనాన్ని కల్పించడమే ఈ పర్యటన ఉద్దేశమని తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు చారిత్రక కట్టడాలు, జీవ వైవిధ్యం, నీటి వనరులు, మిషన్ భగీరథ నీటి శుద్ధీకరణ విధానం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి పాపిరెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ. 1.30 కోట్లతో పార్క్ అభివృద్ధి

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

*చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త*



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని 14 వ వార్డులో రూ. 1.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్న కంఠమహేశ్వర కాలనీ పార్క్ కు గురువారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ్, ఉడుగు రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, మర్రిగూడెం, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్, గుర్రంపోడు, దామరచర్ల, అడవిదేవులపల్లి, నార్కెట్‌పల్లి
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# ప్రభుత్వ పాఠశాలలో వేకప్ కాల్ ప్రవేశపెట్టి, సత్ఫలితాలు పొందుతున్న కుర్రారం హై స్కూల్

## మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడమే హెచ్ఎం కోటిరెడ్డి ఆశయం..

*.. రాజాపేట, నవంబర్ 13, ప్రభాతవార్త :*

రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో గత సంవత్సరం 2024 జూన్ లో పదోన్నతిపై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా కోటిరెడ్డి నియమించబడ్డారు. ఆరోజు నుండి కుర్రారం హైస్కూల్ విద్యార్థులను మండల, జిల్లాస్థాయిలో ఒక ప్రత్యేక స్థానంలో నిలబెట్టాలనే సంకల్పంతో నిరంతరం శ్రమిస్తూ వినూత్న పద్ధతిలో విద్యాబోధన సాగిస్తున్నారు. గత సంవత్సరం 100!! రిజల్ట్ సాధించడమే గాక పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ప్రతి ఒక్కరూ 500 పైగా మార్కులు సాధించడంలో అయన పాత్ర అద్వితీయం .అంతేకాక నేటి తరం విద్యార్థుల్లో సాధారణంగా ఉన్నటువంటి అత్యంత దమనీయమైనటువంటి అలవాటు టీవీ వీక్షణం, మొబైల్ ఫోన్ వాడకం అందులో మరి సామాజిక మాధ్యమాలు పట్ల ఆకర్షితులై ఒక వ్యసనంగా మారుతున్నటువంటి క్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అందరినీ ఈ ప్రధానోపాధ్యాయుల కౌన్సిలింగ్ ద్వారా వాటన్నింటికీ చాలా దూరంగా ఉంటూ అవసరమైన విషయాలను మాత్రమే మాధ్యమాలను ఉపయోగించుకునేటట్లుగా చేయడంలో సఫలీకృతులై గ్రామస్తుల అభినందనలు ప్రశంసలు పొందడం ఆయన పనితనానికి ఒక తార్కాణం...

చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను లక్షల రూపాయలు ఖర్చు చేసి సామాజిక స్థాయి పెంచుకోవడం కోసము కావచ్చు, గొప్పల కోసం కావచ్చు తమ





కష్టార్జితాన్ని మొత్తాన్ని ధారగా పోసి ప్రైవేట్ కాన్వెంట్లకు విద్యాసంస్థలకు పంపిస్తున్నప్పటికీ , ఏ ఒక్క ప్రైవేట్ కాన్వెంట్ గాని విద్యాసంస్థ గాని విద్యార్థుల పై వ్యక్తిగతంగా శ్రద్ధ వహించి వారి యొక్క విద్యా వ్యక్తిగత మూర్తిమత్వాన్ని సమీక్షి ంచి ప్రత్యక్షంగా విద్యార్థులను పట్టించుకునే ఒక సంస్థ అధిపతి లేదా అధికారి గాని కనుచూపు మేరలో కనిపించరు కానీ ఈ ప్రధానోపాధ్యాయులు ఉదయం 5 గంటలకే వీడియో వేకప్ కాల్ ద్వారా విద్యార్థులను నిద్రలేపి 7 గంటల వరకు ఒక్కొక్కరిని సమీక్షి ంచి వారి వారి విద్యా స్థాయిలని బట్టి వారికి దిశా నిర్దేశం చేస్తూ నిరంతరం పర్యవేక్షి స్తూ రాష్ట్రంలోనే ఒక నూతన వరవడిని విద్యావ్యవస్థకు పరిచయం చేసి గ్రామస్తుల, తోటి సహచరుల అంబరాన్ని అంటే ఆధారాభిమానాలను సొంతం చేసుకున్నటువంటి వ్యక్తి జి. కోటి రెడ్డి.

పిల్లలను గ్రూపులుగా విభజన చేసి వారిని ఉపాధ్యాయులందరికీ దత్తత ఇచ్చి విద్యార్థులను రీడింగ్



రైటింగ్ అర్థమెటిక్ లలో తీర్చిదిద్ది ప్రతి విద్యార్థికి బేసిక్ నాలెడ్జి తో పాటు చక్కటి క్రమశిక్షణను తల్లిదండ్రులపై, తోబుట్టవులపై ప్రేమానురాగాలను పెద్దలను గౌరవించడం లాంటి మోరల్ ఎడ్యుకేషన్ తో పిల్లల్ని తీర్చిదిద్దుతున్నారు పదవ తరగతి విద్యార్థులకు సాధారణంగా అన్ని పాఠశాలల్లో పరీక్షలకు ముందు వేకప్ కాల్ మొక్కుబడిగా చేపడుతారు, కానీ ఈ ప్రధానోపాధ్యాయుడు గత సంవత్సరం జూన్ 2024 నుండి వీడియో వేకప్ కాల్ తో నేటి వరకు కొనసాగిస్తూనే ఉన్నాడు.

ఫోన్ కాల్ ద్వారా విద్యార్థులను నిద్ర లేపడం కంటే కూడా మరింత ప్రయోజనకరంగా వేకప్ కాల్ ఉండాలని వీడియో వేకప్ కాల్ అయితే విద్యార్థులను నిరంతరం ప్రత్యక్షంగా గమనించవచ్చని ప్రయోగాత్మకంగా ఆచరించి అబ్బురపరిచినటువంటి ప్రధానోపాధ్యాయులు జి. కోటిరెడ్డి.కేవలం పదవ తరగతి విద్యార్థులనే కాకుండా అన్ని తరగతులు ఆరు నుండి పదో తరగతి వరకు ఈ ప్రత్యేక వీడియో వేకప్ కాల్ ప్రోగ్రాం ని అమలు చేసి ఒక మంచి వరవడిని సృష్టించి ఉదయం ఐదు గంటలకు విద్యార్థులను బ్రహ్మ ముహూర్తం న నిద్రలేపి అభ్యాసన చేయడం ద్వారా సాధారణ టైమ్ కంటే రెట్టింపు విషయ అవగాహన కలుగుతుందని చదివిన విషయం చక్కగా ఒంట పడుతుందని ఈ వీడియో పాఠాలను ఎంచుకోవడం జరిగింది .విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నప్పటికీ ప్రధానోపాధ్యాయులు ఈ విధంగా ఉదయాన్నే 5 గంటలకే నిద్రలేపి వీడియో కాల్ ద్వారా పర్యవేక్షి ంచడం అనేది ఎంతో ఆనందంగా ఉందని గ్రామస్తులు అందరూ ఎంతో ప్రశంసిస్తున్నారు.

కేవలం చదువుకే ప్రాధాన్యత ఇవ్వకుండా ఆట, పాటల తో విద్యార్థులు ఆనందంగా చదువుకునేట్లు పాఠశాలలో అన్ని వసతులు కల్పించారు. మరో ప్రత్యేకత ఏంటంటే ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడే విధంగా పిల్లలను తీర్చిదిద్దాలని గట్టి సంకల్పంతో పాఠశాల ఆవరణలో ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థి ఆంగ్లంలోనే మాట్లాడాలని నిబంధన పెట్టి ప్రధానోపాధ్యాయుల తో సహా అందరూ ఆంగ్లభాషలో మాట్లాడుతూ పిల్లలను ప్రోత్సహిస్తూ ఏ ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు తీసిపోని విధంగా అంతే ధీటుగా కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందిస్తున్నారు. ఆరవ తరగతి మొదలుకొని పదవ తరగతి వరకు ప్రతి పిల్లవాడు ఆంగ్ల భాషలో మాట్లాడే ప్రయత్నం చూసి తల్లిదండ్రులు గ్రామస్తులు అందరూ కూడా ముచ్చట పడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఈ మార్పును పలు నోళ్ళ ప్రశంసిస్తున్నారు.

## జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ,స్పెషల్ ఆఫీసర్ సందర్శన.





*యాదగిరిగుట్ట, నవంబర్ 13,ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ భీమ్ సింగ్ సందర్శించారు. ఈ ప్రక్రియలో భాగంగా ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఆదేశించినటువంటి 90 రోజుల ప్రణాళిక గురించి కళాశాలలోని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రణాళికను ప్రణాళికబద్ధంగా పాటించి వార్షిక పరీక్షలలో మంచి ఉత్తీర్ణత మార్కులు సాధించాలని మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా కళాశాలలోని ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బందితో సమావేశమై విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకి హాజరయ్యేటట్లు వారికి రోజు పరీక్షలు నిర్వహించి వార్షిక పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని అడ్మిషన్లను పెంచాలని సూచించారు. అలాగే కళాశాలలోని అన్ని రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి. మంజుల మేడం, అధ్యాపక సిబ్బంది, ఇతర నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పుష్కర వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానించిన అంజయ్య స్వామి

*రాజాపేట , నవంబర్ 13 ప్రభాతవార్త :*

ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశ్వవ్యాప్తం చేసే లక్ష్యంలో భాగంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవ కార్యక్రమాల్లో భక్తజనులు పాల్గొనాలని కోరుతూ పాలకవ్నర్గ ఆధ్వర్యంలో బాధ్యతగా విస్తృత ప్రచారాన్ని చేస్తున్నారు. యాదగిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం ఆధీనంలోని లోటస్ టెంపుల్ 12వ వార్షికోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను కైలాసపురం కన్యకా పరమేశ్వరి ఆలయ వ్యవస్థాపక, వాసవి ఉపాసకులు, భక్తి రత్న అవార్డు గ్రహీత వంగపల్లి అంజయ్య స్వామి ఆలయం పాలకవర్గ సభ్యుల తరఫున గురువారం అందజేశారు. పలువురు ప్రముఖులకు నేరుగా అందజేసి వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోరారు. ఈ నెల 12 నుంచి జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా 14 న, ముగింపు



ఉత్సవాలు జరుగుతాయని వివరించారు. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘ నాయకులు బిజ్జాల విశ్వనాథంకు ఆహ్వాన పత్రికను అందజేసి వార్షికోత్సవ వేడుకలకు రావాలని కోరారు.

## తుర్కపల్లి తహసిల్దారుగా జలజ కుమారి

*తుర్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవా*

త్తుర్కపల్లి మండల తహసిల్దార్ గా జలజ కుమారి గురువారం బాధ్యతలను స్వీకరించారు. తుర్కపల్లి మండలంలో తాసిల్దారుగా విధులు నిర్వహించిన దేశ్య నాయక్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. కలెక్టర్ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న జలజ కుమారి తుర్కపల్లి తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ఐ



జహంగీర్, సీనియర్ అసిస్టెంట్ సలీం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మదర్ డైరీ రైతులను పట్టించుకోని పాలకులు

*రాజాపేట, నవంబర్ 13, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత రైతులను నిండా ముంచిందని ముఖ్యంగా మదర్ డైరీ రైతులకు రావలసిన 8 బకాయి పాల బిల్లులు ఇవ్వలేదని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు రైతులకు నాలుగు రూపాయలు ఇన్సెంటివ్ ఇస్తానని చెప్పి మోసం చేసి అధికారం వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు రైతులను ఆదుకున్న పాపాన పోలేదన్నారు. వెంటనే రైతులకు రావలసిన బకాయిలు ఇవ్వాలని, రైతులకు ..4 ఇన్ సెంట్ అందించాలని



డిమాండ్ చేసారు. రైతులకు సబ్సిడీ పై జొన్నలు గడ్డి విత్తనాలు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గుంటి మధుసూదన్ రెడ్డి, బొంగోని ఉప్పలయ్య, బూరుగు నర్సిరెడ్డి, నాగిర్తి గోపాల్ రెడ్డి, ఏమ్మ భాస్కర్, గంధముల సురేష్, బర్మ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాకతీయ కమ్మ సంఘం కార్తీక భోజ నాలు

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త*

హుజూర్ నగర్ మండల కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన, వనభోజన కార్యక్రమాన్ని 14న శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

పట్టణం లోని లక్కవరం రోడ్ లో ఉన్న కోట లక్ష్మీ  ్మ నరసింహారావు తోట లో నిర్వహించే ఈ వనభోజన కార్యక్రమంలో భాగంగా ఉదయం 7 గంటలనుండి 10 గంటల వరకు పూజా కార్యక్రమము, 10 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంట వరకు సాంస్కృతిక కార్య క్రమాలు అనంతరం సామూహిక వనభోజన కార్యక్రమము జరుపు తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కమ్మ బంధువులు అంద రూ సకాలంలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.